
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY ఖమ్మం KHAMMAM

బుధవారం, 26 ఫిబ్రవరి 2025



రూ.38 లక్షలకు ఐపీ దాఖలు

ఖమ్మం లీగల్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): నేలకొండపల్లికి చెందిన తిరువాయిపాటి వెంకటేశ్వరరావు రూ.38లక్షల 20వేలకు దివాలా పిటిషన్ దాఖలుచేశాడు. రియల్ఎస్టేట్, వైన్స్ వ్యాపారం చేసే వెంకటేశ్వరరావు.. వ్యాపార అవసరాల కోసం అధిక వడ్డీలకు అప్పులుచేశాడు. ఫైనాన్స్ సంస్థలు, ప్రైవేటు వ్యక్తుల వద్ద అధిక మొత్తంలో అప్పలు చేశాడు. అయితే వ్యాపారంలో నష్టాలు రావటం.. ఇదే సమయంలో రుణదాతల నుంచి ఒత్తిడి తీవ్రం కావటంతో ఏడుగురిని ప్రతివాదులుగా చేరుస్తూ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో దివాలా పిటీషన్ దాఖలుచేశారు.



నీలాద్రి ఆలయంలో రుద్రాక్షలతో శివలింగం

శివ శివ శంకర..

- మహాశివరాత్రికి ముస్తాబైన శైవక్షేత్రాలు
- విస్తృత ఏర్పాట్లు చేసిన అధికారులు, ఆలయ కమిటీలు
- పలు ఆలయాల్లో కనులపండువ చేయనున్న శివపార్వతుల కల్యాణం
- జాగరణ భక్తుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు
- కూసుమంచి, నీలాద్రి, తీర్థాల క్షేత్రాల్లో ఆధ్యాత్మిక సౌరభం
- భక్తుల కోసంప్రత్యేక బస్సులు

ఖమ్మం ఖానాపురం హవేలి/కొత్తగూడెం సాంస్కృతికం, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని ఉమ్మడి జిల్లా అంతటా ఆధ్యాత్మిక వాతావరణం అలముకుంది. శైవక్షేత్రాలన్నీ ఓంకారనాదంతో ప్రతిధ్వనిస్తున్నాయి. బుధవారం జరిగే పండుగ కోసం భక్తలోకం భక్తిప్రపత్తులతో సిద్ధమైంది. వేకువజాము నుంచే ఆలయాలకు తరలిరానున్నారు. ఆయా ఆలయాల్లో అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. రాత్రి నిర్వహించే శివ పార్వతుల కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. చలువ పందిళ్లు, క్యూలైన్లు, స్నాన ఘట్టాలు, తాగునీరు, తదితర ఏర్పాట్లను చేశారు.

ఖమ్మం జిల్లాలోని తీర్థాల సంగమేశ్వరస్వామి ఆలయం, కూసుమంచిలోని రామలింగేశ్వర స్వామి ఆలయం, స్నానాల లక్ష్మీపురంలోని చంద్రశేఖరస్వామి ఆలయం, మధిరలోని మృంత్యుంజయ స్వామి ఆలయం, రామలింగేశ్వరస్వామి ఆలయం, సత్తుపల్లిలోని నీలాద్రి శివాలయం, ఖమ్మం బ్రాహ్మణబజార్‌లోని శివాలయం, గుంటుమల్లేశ్వరస్వామి ఆలయం, కైకొండాయిగుడెంలోని కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం, ఇండస్ట్రీయల్ ఏరియాలో శ్రీవిశాలక్షి సమేత కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం తోపాటు ఇంకా అనేక శివాలయాల్లో ఏర్పాట్లను పూర్తి చేశారు. ఆర్టీసీ అధికారులు జిల్లాలోని ఏడు డిపోల (మిగతా 4వ పేజీలో)




కూసుమంచి గణపేశ్వరుడు

ఇలా ఓటేయండి..

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు ఉండవు. బ్యాలెట్ పేపర్ మాత్రమే ఉంటుంది. బ్యాలెట్ పేపర్‌పై పోటీ చేస్తున్న అభ్యర్థి పేరు, ఫొటో ఉంటాయి.
- ప్రాధాన్య క్రమంలో ఓటరుకు నచ్చిన అభ్యర్థి పేరు ఎదురుగా ఉన్న గడి లో "1" నెంబరు వేయాలి. ఎన్నికల అధికారులు ఇచ్చిన వాయిలెట్ పెన్నుతో మాత్రమే వేయాలి
- తరువాత ప్రాధాన్య క్రమంలో ఓటరు తనకు ఇష్టమైన వారికి 2,3,4.. ఇలా వేయచ్చు
- ఒక్కరికే ఓటు వేయవలసిన అవసరం లేదు. ఎందరికైనా వేయచ్చు. అయితే ఇద్దరికి ఒకే నెంబరు వేయకూడదు
- వరుస క్రమం తప్పరాదు. అనగా ఓటరు 1 వేయకుండా 2,3,4 ప్రాధాన్యాలు వేయరాదు. అలా చేస్తే ఓటు చెల్లుబాటు కాదు.
- 1,2,3,4,5 లాంటి సంఖ్యలనే వేయాలి. రోమన్ సంఖ్యలు వాడరాదు.
- అంకెలు కాకుండా సున్నాలు చుట్టడం, మార్కులు పెట్టడం లాంటివి చేయరాదు.
- ఓటు వేయడానికి పోలింగ్ బూత్ కి వెళ్లే సమయంలో ఎన్నికల సంఘం అనుమతించిన ఏదైనా గుర్తింపు కార్డు తప్పనిసరిగా తమ వెంట తీసుకొని వెళ్లాలి.

-ఆంధ్రజ్యోతి, ఇల్లెందు



టీచర్స్ ఛాయిస్ ఎవరో!?

- నెల రోజుల పాటు సందడిగా సాగి ముగిసిన ప్రచారం
- ఉమ్మడి జిల్లాలో 6,111 ఓటర్లు.. 44 పోలింగ్ కేంద్రాలు...
- ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్
- రేపు సాయంత్రం వరకు సెక్షన్ 163 అమలు
- ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్న ఇరుజిల్లాల కలెక్టర్లు
- భారీ ఎత్తున పోలీసు బందోబస్తు

రేపే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

ఖమ్మం, ఆంధ్రజ్యోతి ప్రతినిధి/కొత్తగూడెం, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార పర్వం మంగళవారం సాయంత్రం ముగిసింది. ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పరిధిలో గురువారం జరగనున్న పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో మొత్తం 25,797మంది ఓటర్లు ఉండగా వీరిలో పురుష ఓటర్లు 15,483మంది, మహిళా ఓటర్లు 10,314మంది ఉన్నారు.

ఖమ్మం జిల్లాలో 4,089మంది ఓటర్లు ఉండగా 21 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2,022 మంది ఓటర్లు ఉండగా వీటిలో పురుషులు 1,068, మహిళా ఓటర్లు 954మంది ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 23 పోలింగ్‌స్టేషన్లు ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికల్లో మొత్తం 19మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఎన్నికల ప్రచారం ముగియడంతో ఇక ఓటర్లకు తాయిలాలు పంచేందుకు సిద్ధమయ్యారు. కొందరు అభ్యర్థులు ఓటుకు రూ.2వేల నుంచి రూ.2,500 వరకు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు సమాచారం. 27వ తేదీ ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరగనుంది.

అభ్యర్థుల పోటా పోటీ..

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ తరపున పింగిలి శ్రీపాల్‌రెడ్డి, యూటీఎఫ్ నుంచి అలుగుబెల్లి నర్సిరెడ్డి, తపస్ యూనియన్ నుంచి పులి సరోత్తమ్‌రెడ్డి నిలబడ్డారు. ఇండిపెండెంట్ అభ్యర్థులుగా గాలిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, ఎస్.సుందర్‌రాజు, అర్వస్వాతి, పన్నాల గోపాలరెడ్డి, తలకొల పురుషోత్తంరెడ్డి, తాటికొండ వెంకటరాజయ్య, చాలిక చంద్రశేఖర్, కొలిపాక వెంకటస్వామి, లింగడి వెంకటేశ్వర్లు, కంటె సాయన్న, యేలే చంద్రమోహన్, దామోర బాబురావు, బంక రాజు, జంగిలి కైలాసం, జే. శంకర్... పోటీలో ఉన్నారు. వీరిలో గాలిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అంతర్గతంగా మద్దతిస్తున్నట్లు సమాచారం. అభ్యర్థులు పోటాపోటీగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులను, ఉపాధ్యాయులను కలిసి ఓటు అభ్యర్థించారు. ఉపాధ్యాయ సంఘాలు తమ అభ్యర్థుల కోసం భారీగా ప్రచారం నిర్వహించాయి.

పోలింగ్ ఏర్పాట్లు పూర్తి

పోలింగ్ నిర్వహణకు ఎన్నికల అధికారులు (మిగతా 4వ పేజీలో)

163 సెక్షన్ అమలు : భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి. పాటిల్



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో 48గంటల సైలెన్స్ పీరియడ్ అమలులో ఉంటుందని భద్రాద్రి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. సైలెన్స్ పీరియడ్‌లో సభలు, సమావేశాలు, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేహాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై ఎన్నికల సంఘం నిషేధం విధించినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నామన్నారు. ఈ పీరియడ్‌లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే విచారణ జరిపి చర్యలు తీసుకుంటమన్నారు. పోలింగ్ పూర్తయ్యే వరకు జిల్లా యేతర వ్యక్తులు ఎవ్వరూ ఇక్కడ ఉండవద్దని స్పష్టం చేశారు.

పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి: ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు 9 సెక్టోరల్ అధికారులు, 28మంది ప్రొసీడింగ్ అధికారులు 27 అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులు 58మంది పోలీసుసిబ్బంది, 28 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని తెలిపారు. కలెక్టరేట్‌లో బుధవారం సిబ్బందికి పోలింగ్ మెటిరియల్ అందించి పోలింగ్ కేంద్రాలకు తరలిస్తామని తెలిపారు. పోలింగ్ పూర్తయిన తరువాత బ్యాలెట్ బాక్సులు నేరుగా నల్లగొండలోని రిసెప్షన్ కేంద్రాలకు చేరతాయని తెలిపారు.

'సీతారామ'లో మరో ముందడుగు

- యాతాలకుంట టర్మినల్ భూ సేకరణకు రూ.50 కోట్లు మంజూరు
- ఉదయం మంత్రి తుమ్మల విజ్ఞప్తి.. సాయంత్రం కల్లా సీఎం రేవంత్‌రెడ్డి ఉత్తర్వులు
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి తుమ్మల



ఖమ్మం, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): సీతారామ ప్రాజెక్టు (సత్తుపల్లి యాతాలకుంట (ట్రంక్) భూ సేకరణకు పెండింగ్‌లో వున్న రూ.80 కోట్లు తక్షణమే మంజూరు చేస్తే పనులు వేగవంతంగా జరుగుతాయని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ఉదయం కలిసి విజ్ఞప్తి చేయగా, సీఎం తక్షణమే రూ.50 కోట్లు నిధులు మంజూరు చేశారు. దీంతో రూ.50కోట్ల నిధులు భూ సేకరణ నిమిత్తం నీటి పారుదలశాఖకు కేటాయించారు. సీతారామ సాగునీటి ప్రాజెక్టు పనులను ఏన్కూరులోని పొతుగూడెం వద్ద సోమవారం పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు... సత్తుపల్లికి ఈ ఏడాదే గోదావరి జలాలు అందించాలని పనులు వేగవంతంగా చేయాలని ప్రాజెక్టు పనుల్లో నిర్లక్ష్యం ఉండవద్దని అధికారులను ఆదేశించారు. యాతాలకుంట టర్మినల్‌కు రూ.80 కోట్ల వరకు నిధులు భూ సేకరణ నిమిత్తం అవసరం ఉందని, మంత్రి తుమ్మల దృష్టికి రావటంతో రూ.50 కోట్ల నిధులు తక్షణమే మంజూరు చేయాలని సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. యాతాలకుంట టర్మినల్ పనులు సకాలంలో పూర్తి జరిగితే ఈ ఏడాదే గోదావరి జలాలు సత్తుపల్లి ప్రాంతానికి పూర్తిగా అందించవచ్చని ముఖ్యమంత్రికి వివరించటంతో సత్తుపల్లి ట్రంక్ భూ సేకరణ పనుల నిమిత్తం నిధులు అందిస్తామని మంత్రి తుమ్మలకు సీఎం హామీ ఇచ్చారు. సాయంత్రానికే రూ.50 కోట్లు నిధులు మంజూరు చేయించారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎంపీ రఘురాంరెడ్డి

కిష్టారం సమస్యపై సీఎంతో మాట్లాడతా: ఎంపీ

4



ఖమ్మంలో మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఎల్ఆర్ఎస్ లక్ష్యం పూర్తిచేయాలి

- రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు మునిసిపాలిటీలతో సమన్వయం జరపాలి
- మార్చి 31 నాటికి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పూర్తికావాలి
- అధికారులతో సమీక్షలో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

ఖమ్మం సంక్షేమ విభాగం, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): ఎల్ఆర్ఎస్‌లో పారదర్శకత కోసం రాష్ట్ర ప్రభుత్వం మునిసిపాలిటీ, రెవెన్యూ, ఇరిగేషన్‌శాఖలను క్షేత్రస్థాయిలో పరిశీలన అనంతరం దరఖాస్తులు పరిష్కరించాలని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినా ఆ మేరకు పని జరగలేదని, మూకుమ్మడిగా పని చేస్తేనే ఎల్ఆర్ఎస్ లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదేశించారు. మంగళవారం ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ అభిషేక్ అగస్త్య, పోలీసు కమిషనర్ సునీల్‌దత్‌తో కలిసి ఎల్ఆర్ఎస్ పురోగతిపై సమీక్షించారు. ఎల్1, ఎల్2, ఎల్3 స్థాయిలో దరఖాస్తుల పెండింగ్‌పై సంబంధితశాఖల అధికారుల వివరణ కోరారు. ఇరిగేషన్, రెవెన్యూశాఖలు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకపోవటంతోనే ఎల్2లో దరఖాస్తులు అధికంగా పెండింగ్‌లో ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక మీదట జిల్లాలో 14 బృందాలను మున్సిపాలిటీ, ఇరిగేషన్, రెవెన్యూశాఖలు (మిగతా 4వ పేజీలో)

నిబద్ధత గల కమ్యూనిస్టును కోల్పోయాం

- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ
- పోటు ప్రసాద్ కుటుంబానికి పరామర్శ

ఖమ్మం ఖానాపురం హవేలి, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మృతితో నిబద్ధత, అంకితభావం కలిగిన కమ్యూనిస్టును కోల్పోయామని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. పోటు ప్రసాద్ మృతి చెందిన సమయంలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అమెరికాలో ఉండి అందుబాటులో లేకపోవటంతో అంత్యక్రియలో పాల్గొనలేదని పార్టీ వర్గాలు తెలిపాయి. విద్యార్థి దశ నుంచే అంచెలంచెలుగా కమ్యూనిస్టు పార్టీలో ప్రసాద్ ఎదగటంతోపాటు అంకిత భావంతో పార్టీ విస్తరణకు, ప్రజా ఉద్యమాలకు కృషి చేశారన్నారు. మంగళవారం నారాయణ పోటు ప్రసాద్ కుంటుబాన్ని పరామర్శించారు. ప్రసాద్ సతీమణి నిర్మల, కుమారుడు సాత్విక్‌ను పలకరించి మాట్లాడారు. ప్రసాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ప్రసాద్ కుటుంబంతో తనకు దశాబ్దాలుగా అనుబంధం ఉందన్నారు. అమెరికాలో ఉన్న తనకు పోటు ప్రసాద్ మరణించారన్న విషయం తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యానని అన్నారు. ఆయన ఆశయ సాధనకు పునరంకితం కావాలన్నారు. ఆయన కుటుంబానికి అండగా నిలుస్తామని అన్నారు. ఎన్నో ప్రజా పోరాటాల్లో పోటు ప్రసాద్ పాల్గొన్నారని అన్నారు. ఆయన మరణం తీరని లోటని అన్నారు. ఆయన ఆశయ సాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోటు కళావతి, పోటు పూర్ణచంద రావు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జితేంద్రరెడ్డి, యర్రబాబు, కార్యవర్గ సభ్యులు శింగు నరసింహా రావు, వెంకటేశ్వరరావు, మల్లేష్ పాల్గొన్నారు.



ప్రసాద్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నారాయణ

రంజాన్ పర్వానికి అన్ని ఏర్పాట్లు

- ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలి
- కలెక్టర్, సీపీ, కేఎంసీ కమిషనర్

ఖమ్మం సంక్షేమ విభాగం, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): రానున్న రంజాన్ మాసం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ప్రతి మసీదు వద్ద ప్రభుత్వశాఖల ఆధ్వర్యంలో అవసరాల మేరకు ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం పోలీసు కమిషనర్ సునీల్‌దత్, కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ముస్లిం మత పెద్దలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మునిసిపాలిటీల్లో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతీ మసీదు వద్ద పారిశుధ్య పనులు చేపట్టాలని, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు కమిషనర్ సునీల్‌దత్ మాట్లాడుతూ పోలీసుశాఖ ఆధ్వర్యంలో పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తామని పోలీసు సంరక్షణ ఉంటుందన్నారు. కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ఏర్పాట్లుపై వివరించారు. అసిస్టెంట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి పురంధర్, ఆర్డీవో నర్సింహారావు, ఏఎంసీ అహ్మద్ షఫీ ఉల్లా పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

- విలువ రూ.90 లక్షల పైనే..
- 41 గ్రాముల బంగారం స్వాధీనం
- ఇద్దరు నిందితుల అరెస్ట్
- ఒడిసాలో కొని పూణెకు తీసుకువెళ్తుండగా పట్టుకున్న పోలీసులు

5

సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు

- సత్వరమే తరలించేలా చర్యలు తీసుకోవాలి
- లేకుంటే 2 లక్షల ఎకరాలకు సాగునీటి ఎద్దడి
- సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం మార్కెట్, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): గోదావరి జలాలను యుద్ధ ప్రాతిపదికన సాగర్ ఆయకట్టుకు తరలించి, ఎండుతున్న పంటలను కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో 2 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, వరి, మిరప, పెసర పంటలు ఎండుతున్నాయని,గింజ దశలో ఉన్న పంటలు ఉన్నాయని తెలిపారు. సకాలంలో నీళ్లందకుంటే ఆయా పంటలు ఎండి రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. సాగర్ ఎడమ కాల్వకు సీతారామ ప్రాజెక్టును అనుసంధానం చేయకపోవడం ప్రభుత్వ యంత్రాంగం అసమర్థతకు నిదర్శనం అని పేర్కొన్నారు. మంత్రులు, అధికారులు తక్షణమే స్పందించి సాగునీరు అందించకుంటే రైతులు రోడ్డు మీదకు వస్తారని హెచ్చరించారు.

శివరాత్రికి సర్వం సిద్ధం

స్నానాల లక్ష్మీపురంలో భారీ ఏర్పాట్లు



శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం

వైరా, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని స్నానాల లక్ష్మీపురంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీరామ లింగేశ్వరస్వామి ఆలయం మహాశివరాత్రి జాతరకు ముస్తాబైంది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్వగ్రామమైన ఈ స్నానాల లక్ష్మీపురంలో శివరాత్రి జాతర కోసం అన్నిశాఖల అధికారులు కొన్నిరోజుల నుంచి ఏర్పాట్లు చేపట్టి పూర్తిచేశారు. ఇద్దరు ఏసీపీలు, ఇద్దరు సీఐలు, తొమ్మిదిమంది ఎస్ఐలు, 110మంది పోలీసు సిబ్బందితో సహా 123మందితో పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశామని ఏసీపీ ఎంఏ.రెహ్మాన్, సీఐ ఎన్.సాగర్ తెలిపారు. అలాగే ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ ఆదేశాలతో వైరా ఏసీపీ రెహ్మాన్ పర్యవేక్షణలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నారు. పార్కింగ్ వివరాలను ఆయన వివరించారు. దాదాపు రూ.ఏడుకోట్లతో చేపట్టిన ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా నూతనంగా చేపట్టిన కల్యాణవేదికను పార్వతీ పరమేశ్వరుల కల్యాణం కోసం ముస్తాబు చేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నందిని దంపతులు, ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, లలిత దంపతులు పెళ్లిపీటలమీద కూర్చోని కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నారు.

కల్యాణానికి సర్వం సిద్ధం

కారేపల్లి, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పురాతన శివాలయం, లింగంబంజార, మాణిక్యారం, చీమలపాడు, గేటుకారేపల్లి, ఉసిరికాయలపల్లి గ్రామాల్లో శివాలయాల్లో శివపార్వతుల కల్యాణం నిర్వహించనున్నారు. పోలంపల్లి గ్రామంలో కొటిలింగాల జాతరకు అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు ఆలయ చైర్మన్ అలెం వెంకటేశ్వర్లు తెలిపారు.

హర హర మహాదేవ

శివపార్వతుల కల్యాణానికి ముస్తాబైన కూసుమంచి గణపేశ్వరాలయం

కూసుమంచి, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): కూసుమంచిలోని గణపేశ్వరాలయం శివపార్వతుల కల్యాణానికి ముస్తాబైంది. కాకతీయుల నాటి ఈ శైవక్షేత్రంలో బుధవారం మహాశివ రాత్రి జాతర జరుగనుంది. శివరాత్రి రోజున మహాశివుని దర్శించుకుంటే కోటిజన్మల పాపపరిహారం జరుగుతుందని భక్తుల నమ్మకం. దీంతో మూడు రోజులపాటు జరుగనున్న ఉత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొననున్నారు. అధికారులు అందుకు తగినట్టుగా ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. వందమంది పోలీసులు బందోబస్తు విధుల్లో పాల్గొననున్నారు. పాములపుట్ట, నవగ్రహాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఏర్పాట్లు పూర్తి: ఆలయ ఈవో శ్రీకాంత్

మహాశివరాత్రిని పురస్కరించుకుని కూసుమంచి శివాలయంలో మహాదేవుని దర్శించుకునేందుకు ఏర్పాట్లు పూర్తి చేశాం. జిల్లా నుంచే కాకుండా సరిహద్దు జిల్లాల నుంచి భక్తులు అధికసంఖ్యలో వచ్చే అవకాశం ఉంది. అర్ధరాత్రి ఒంటిగంటకు



లింగోద్భవ సమయంలో భక్తుల కు అభిషేకంలో పాల్గొనే అవకాశం కల్పించాం.

జక్కేపల్లిలోని శ్రీబాల కోటేశ్వరస్వామి ఆలయంలో...

మండలంలోని జక్కేపల్లి గట్టుపై వెలసిన శ్రీబాలకోటేశ్వరస్వామి ఆలయం మహాశివరాత్రికి ముస్తాబైంది.



గణపేశ్వరాలయం

ఇక్కడ ఏడు రోజులపాటు జాతర జరుగనుంది. సుమారు 300ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయం నల్గొండ- ఖమ్మం సరిహద్దుల్లో ఉండటంతో పెద్దఎత్తున భక్తులు పాల్గొంటారు. మొదటిరోజున శివపార్వతుల కల్యాణం, రెండవ, మూడవ, నాల్గవ రోజున ఉత్సవ మూర్తుల ఊరేగింపు, ఐదోరోజున వసంతసేవ (చక్రస్నానం) తదితర కార్యక్రమాలు జరుగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని దర్శించుకోవాలని ఆలయ ప్రధాన అర్చకులు సంగమేశ్వర ప్రసాదశర్మ విజ్ఞప్తి చేశారు.



నీలకంఠేశ్వరస్వామి ఆలయంలోని రెండు శివలింగాలు

ముస్తాబైన శివాలయాలు

మణుగూరు, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మణుగూరులోని నీలకంఠేశ్వరుడి దేవాలయం, పీవీ కాలనీ శివాలయం, అశోక్ నగర్‌లోని మల్లికార్జున దేవాలయం, భవానీ శంకర్, గుట్టమల్లారం గ్రామంలోని ఉమారామలింగేశ్వరా స్వామి ఆలయంతో పాటు కొండాయిగూడెంలోని వైద్యనాథలింగేశ్వర దేవాలయంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. పాత మణుగూరు గ్రామంలో 80 ఏళ్ల క్రితం గ్రామస్థుల సారథ్యంలో భూగర్భంలో ఉన్న కాకతీయుల కాలం నాటి శివలింగాన్ని వెలుపలికి తెచ్చారు. నాటి నుంచి శివరాత్రి వేడుకలను నిర్వహిస్తున్నారు.

మహిమాన్వితుడు నీలాద్రీశ్వరుడు



నీలాద్రి ఆలయం

సత్తుపల్లిరూరల్/పెనుబల్లి, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): పెనుబల్లి మండలం భవన్నపాలెం దగ్గరలోని నీలాద్రి అటవీ ప్రాంతంలో స్వయంభూగా వెలసిన నీలాద్రీశ్వర స్వామి ఆలయం మహాశివ రాత్రి వేడుకలకు సిద్ధమైంది. ఈ ఆలయం కాకతీయుల కాలంలో వెలసినట్లుగా శాసనాలు చెబుతున్నాయి. ఆలయంలోకి అడుగు పెట్టగానే వినాయకుడు, పార్వతీదేవీ, జటాఝూటంతో ఉన్న శివుని విగ్రహాలు దర్శనమిస్తాయి. బ్రహ్మదేవుని తపస్సు ఫలితంగా నీలాద్రీశ్వరునిగా ఇక్కడ అటవీ ప్రాంతంలో కొండపై వెలసినట్లు పురాణ కథలు చెబుతున్నాయి. ఈ ఆలయానికి ఆనుకుని ఒక కోనేరు ఉండగా ఎక్కడో గుట్టలలో నుంచి జలధార రాళ్లగుట్టలలో నుంచి కోనేరులో చేరుతుంది. కొండ పైభాగం నుంచి జలధార సంవత్సరం పొడవునా శివుణ్ని అభిషేకిస్తూ ఉంటుంది.



ముస్తాబైన తీర్థాల దేవాలయం

పోటెత్తనున్న భక్తజనం

ఖమ్మం రూరల్ ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): కోరిన కోర్కెలు తీర్చే తీర్థాల సంగమేశ్వరస్వామికి వందల ఏళ్ల చరిత్ర ఉంది. ప్రతీ జాతరకు లక్షల మంది భక్తులు సంగమేశ్వరస్వామిని దర్శించుకుని తరించిపోతుంటారు. ఆలయం పక్కనే గల త్రివేణి సంగమంలో స్నానమాచరించి శివుని దర్శనంచేసుకుంటే ఎంతో పుణ్యఫలం దక్కుతుందని భక్తులనమ్మకం. భక్తులు కోరిందే తడవుగా తమ కోర్కెలను తీర్చే మహిమ గల స్వామి అని భక్తులు అంటుంటారు.

త్రేతాయుగమున మహారుషులు శివుడు చెప్పిన విధంగా శివలింగాకారాన్ని

మహిమగల దేవుడు తీర్థాల సంగమేశ్వరుడు

ఏర్పాటుచేసి సంగమేశ్వరుని ఆలయంగా నామకరణం చేశారు. అనంతరం కీకారణ్యంలో కలిసిపోయింది. ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు బజ్జూరు నాగయ్య ఔషధ మూలికల కోసం నదిఒడ్డున ఉన్న మట్టిదిబ్బను తవ్వుతుండగా కొన్ని ఆలయాల ఆనవాళ్లు కనిపించాయి. ఆలయంలో శివలింగం భిన్నంగా ఉండటంతో పాటు పాలరాతి శివలింగం 600ఏళ్ల క్రితం విమాన గోపురాలు, ముఖమండపం ఉన్నాయి. అప్పటి నుంచి మహాశివ రాత్రిని భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తుంటారు.

శివ శివ శంకర..

(3వ పేజీ తరువాయి)

నుంచి శివాలయాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నీలాద్రి, కూసుమంచి ఆలయాల్లో అన్నదానం, మిగిలిన ఆలయాల్లో ప్రసాద వితరణ ఏర్పాట్లు చేసినట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వీరాస్వామి తెలిపారు. భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసి దర్శనాలకు ఇబ్బందులు లేకుండా చేశామని తెలిపారు. ఉచిత దర్శనాల తోపాటు ప్రత్యేక టికెట్‌తో దర్శనాలు అందుబాటులో ఉంటాయన్నారు. బుధవారం తెల్లవారుజామున ఒంటి గంట నుంచే శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాత్రి 12 గంటలకు శివ పార్వతుల కల్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు.



విద్యుత్ వెలుగులో తీర్థాల సంగమేశ్వరాలయం



విద్యుత్ కాంతులతో నీలాద్రి ఆలయం

జాగారం ఉండే భక్తుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పలు ఆలయాలన్నీ శివరాత్రి వేడుకలకు సిద్ధమయ్యాయి. కొత్తగూడెం ప్రగతినగర్ ఉమామహేశ్వర ఆలయం, పాండురంగాభజనమందిరం, రైటర్‌బస్తీలోని త్రిమాత పంచాయతన క్షేత్రం, బూడిదగడ్డలోని శివాలయం, గణేష్‌టెంపుల్, బాబుక్యాంపు తదితర ఆలయాల్లో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాటుచేశారు. శివ జాగరణ కోసం ఆలయాలు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, భక్తిగీతాలు, కల్యాణం నిర్వహించనున్నారు. పినపాక మండలం చింతల బయ్యారం గ్రామంలో గోదావరి నదీ తీరాన గల కాకతీయుల నాటి శైవక్షేత్రంలో శివపార్వతుల కళ్యాణానికి ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. భద్రాచలంలో సీతారామచంద్రస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన అన్నపూర్ణాదేవి సమేత కాశావిశ్వేర స్వామి ఆలయం శివరాత్రి వేడుకలకు ముస్తాబైంది. అమరలింగేశ్వరస్వామి ఆలయం, ఉమారామలింగేశ్వరరస్వామి ఆలయం, అంబసత్రంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేశారు. శివరాత్రిని పురస్కరించుకొని రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి పవిత్ర గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించనున్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం



చికిత్స పొందుతున్న సదానందం

ఇల్లెందు, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఇల్లెందు వ్యవసాయ మార్కెట్‌లో మంగళవా రం సాయంత్రం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ముప్పి డి సదానందం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. మార్కెట్ యార్డులో పురుగుల మం దు తాగడంతో గమనించిన తోటి సిబ్బంది హుటాహుటిన ఇల్లెందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించాలని వైద్యులు సూచించారు. ఆసుపత్రిలో బాధితుడు సదానందం విలేకర్లతో మాట్లాడుతూ 18 ఏళ్లుగా ఔట్‌సోర్సింగ్ సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్నట్లు తెలిపాడు. మార్కెట్ విధుల నిర్వహణలో తనను వేధిస్తున్నారని తెలిపాడు. రూ.13వేల వేతనంతో పని చేస్తున్న తాను చెక్‌పోస్ట్ నుంచి నెలవారి మామూళ్లు ఎలా తెచ్చి ఇవ్వాలని వాపోయాడు. చెక్‌పోస్ట్ విధులతో పాటు మార్కెట్ యార్డు కార్యాలయంలో ఆఫీసు పనులు కంప్యూటర్ పనులు కూడా చేస్తానని చెప్పాడు. కాగా సదానందం మద్యం సేవిస్తూ విధులు సక్రమంగా నిర్వర్తించటంలేదని మార్కెట్ కమిటీ చైర్మన్ బోనోతు రాంబాబు తెలిపాడు. చెక్‌పోస్టులో అవినీతికి తావులేకుండా సిబ్బంది విధులను తరుతూ మార్చుస్తున్నామని ఎవరూ వేదించలేదని అన్నారు.

మందుబాబుల మధ్య ఘర్షణ

తోటి వర్కర్‌పై సర్జికల్ బ్లేడుతో దాడి

ఖమ్మం క్రైం, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మద్యం సేవిస్తున్న సమయంలో ఇరువురికి ఘర్షణ జరిగి సర్జికల్ బ్లేడుతో ఓ యువకుడిపై తోటి వర్కర్ దాడిచేసిన సంఘటన మంగళవారం సాయంత్రం ఖమ్మం నగరంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని శుక్రవారపుపేటకి చెందిన శ్రీనివాస్ అనే యువకుడు డెకరేషన్ పనులకు వెళ్తుంటాడు. ఆంధ్రాకు చెందిన బా లు అనే మరో యువకుడు కూడా కొంతకాలం గా ఖమ్మం నగరంలో నివాసం ఉంటూ డెకరేషన్ పనులకు వెళ్తుంటాడు. వీరిద్దరూ మంగళవారం సాయంత్రం నగరంలోని ఓ చోట మద్యంసేవిస్తూ ఉండగా ఇద్దరిమధ్య ఓ విషయమై గొడవ జరిగింది. దీంతో కోపోద్రుక్తుడైన బాలు డెకరేషన్‌కు ఉపయోగించే పూలు కట్‌చేసే సర్జికల్ బ్లేడుతో శ్రీనివాస్‌పై దాడిచేశాడు. ఈ దాడిలో శ్రీనివాస్ నుదుటి భాగంలో నరంతెగి రక్తస్రావం జరిగింది. దీంతో స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు చికిత్స అందించారు. అనంతరం విషయం తెలిసిన కుటుంబ సభ్యులు ఆసుపత్రివద్దకు వచ్చి గాయపడిన శ్రీనివాస్‌ను నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం శ్రీనివాస్ అక్కడ చికిత్స పొందుతున్నాడు. గాయపడిన శ్రీనివాస్ స్నేహితులు బాలు అనే యువకునిపై కూడా తీవ్రంగా దాడిచేసి గాయపరిచినట్లు తెలిసింది. ఈ విషయమై పోలీసులకు ఇంకా ఫిర్యాదు అందలేదని తెలిసింది.

కిష్టారం సమస్యపై సీఎంతో మాట్లాడతా: ఎంపీ రఘురాంరెడ్డి

సత్తుపల్లి, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ముగ్గురు మంత్రులతో చ ర్చించి కిష్టారం సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడతానని ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురాంరెడ్డి, టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబులు హామీ ఇచ్చారు. మండలంలోని కిష్టారం వద్ద 15రోజులుగా రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఆయన మంగళవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. మీరు చేసిన త్యాగాలకు ఈరోజు ప్రాణాలను తీసుకునే పరిస్థితికి వచ్చిందని, గ్రామంలో బంకర్‌కు దగ్గరగా అంబేద్కర్ కాలనీ, బీసీ కాలనీ ప్రజలు నివసిస్తున్నారని, వీరంతా పర్యావరణం దెబ్బతినడం బాధకరమన్నారు. బంకర్‌ను ఇక్కడి నుంచి మార్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. తామంతా సింగరేణికి వ్యతిరేకం కాదని, తమను అనారోగ్యం పాలుచేస్తున్న సైలోబంకర్‌కు వ్యతిరేకం కాదని ఎంపీకి గ్రామస్థులు వివరించారు. అనంతరం బాధితులు ఇరువురికి వినతిపత్రాలు అందజేశారు.

అశ్వాపురం కానిస్టేబుల్‌కు ప్రశంసాపత్రం




కానిస్టేబుల్‌కు ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎస్పీ

అశ్వాపురం ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): మండలంలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు జిల్లాలోనే అత్యధికంగా ఫోన్లను రికవరీ చేసిన అశ్వాపురం కానిస్టేబుల్ మురళీకృష్ణకు మంగళవారం ఎస్పీ రోహిత్‌రాజ్ ప్రశంసాపత్రాన్ని అందజేశారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేయటం ప్రశంసనీయమన్నారు. ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు సీఈఐఆర్ పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా అన్నిరకాల వివరాలను అందజేయాలన్నారు.

తోటల్లోనే టమాటా..!

- గ్రామీణ ప్రాంతాల్లో పెరిగిన టమాటా దిగుబడులు
- కిలో రూ.100నుంచి రూ.10లకు తగ్గిన ధర



కొత్తగూడెం, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి) : ఈ ఏడాది టమాట ధర ఒక దశలో చూసుకుంటే కిలో రూ. 100లకు విక్రయించారు. కొన్ని ప్రాంతాల్లో కిలో టమాటా రూ. 60 నుంచి రూ. 70లకు విక్రయించారు. ప్రస్తుతం టమాటా కిటో ధర రూ.10లకు పడిపోయింది. గత ఏడాది జూన్‌లో టమాటా ధర బాగా పెరిగింది. రిటైల్‌మార్కెట్లో రూ.100 నుంచి రూ.120 లకు కూడా విక్రయించారు. ఓల్‌సేల్ మార్కెట్లో సైతం రూ.80లకు విక్రయాలు జరిగాయి. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో టమాట దిగుబడులు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో ఇతర రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా మదనపల్లి నుంచి టమాటాలను దిగుమతి చేసుకుని విక్రయాలు నిర్వహించే వారు.

అయితే ఈ ఏడాది భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో టమాట దిగుబడులు రైతులు ఆశించిన దానికంటే అధిక దిగుబడులు వచ్చాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని మండలాల్లోని టమాట పంటను అధికంగా విస్తరణ జరిపారు. తద్వారా ఆశించిన స్థాయికంటే ఎక్కువ మొత్తంలోరైతాంగానికి టమాటా దిగుబడులు మార్కెట్‌లో అదికాస్త ధర తగ్గిందని చెప్పవచ్చు. రూ.100లు ధర పలికినప్పుడు టమాట దిగుబడులు తగ్గిపోవడంతో మార్కెట్‌లో దాని డిమాండ్ పెరుగుతుంది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుజాతనగర్, జూలూరుపాడు, టేకులపల్లి, ఇల్లెందు, టేకులపల్లి, కామేపల్లి మండలాల్లో రైతులు కూరగాయల పంటలను సాగుచేస్తుంటారు. దీనిలో భాగంగానే టమాటను సాగు చేస్తుంటారు. గత ఏడాది ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాల మూలంగా పంటలు దెబ్బతినడంతో అప్పట్లో టమాటాకు అధిక ధర పలికింది. యాసంగి పంటగా నవంబరు, డిసెంబర్ నెలలో టమాట సాగు చేయడంలో అధికంగా దిగుబడులు వస్తున్నాయి. సుజాతనగర్, జూలూరుపాడు, పక్కనే ఖమ్మం జిల్లాలోని ఏన్కూరు, కొణిజర్ల, బోనకల్, తల్లాడ, ముదిగొండ, ఖమ్మం రూరల్, ఖమ్మం అర్బన్ మండలాల్లో అధికంగా టమాట సాగును చేపట్టారు. దీంతో అధిక దిగుబడులు రావడంతో టమాట ధర కిలో రూ.10లకు పడిపోయిందని చెప్పవచ్చు. అయితే ఇక్కడి రైతులుట మాట పంట దిగుబడులు అధికంగా రావడంతో ధరలు సక్రమంగా లేకపోవడంతో రాజమండ్రి, విజయవాడ, వరంగల్, హైదరాబాద్ హోల్‌సెల్ మార్కెట్లకు సరఫరా చేస్తున్నారు. ప్రధానంగా జూలూరుపాడులో పండిన పంట ఒరిస్సా, చత్తీస్‌గడ్, ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు, విశాఖపట్నం తదతర ప్రాంతాలకు ఎగుమతి అవుతుంది. ప్రతిరోజు వెయ్యిటన్నులకు ఎగుమతి చేస్తున్నారు. 30కేజీల టమాటా బాక్స్ ధర రూ. 150లకు ధర పలుకుతుంది. టమాటా ధర పడిపోవడంతో రైతులు ఈ పంట సాగు దండగని వారు లబోదిబోమంటోన్నారు.

ఔట్ సోర్సింగ్ విధానంలో ఆర్టీసీ డ్రైవర్ పోస్టులు

మణుగూరు, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌ఆర్టీసీలో ఔట్ సోర్సింగ్ విధానంలో డ్రైవర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మణుగూరు డిపో మేనేజర్ శ్యాంసుందర్ మంగవారం తెలిపారు. మణుగూరు డిపోలో ఖాళీగా 19 డ్రైవర్ పోస్టులు ఉన్నాయి. ఎనిమిది గం టల పని వేతనం నెలకు రూ.21 వేలు. ప్రతి ట్రిప్పునకు 100 మామూళ్లు, నెలకు 26 మస్టర్లు చేయాల్సి ఉంటుంది. హెవీ ట్రాన్స్‌పోర్టు లైసెన్స్‌తో పాటు మూడు సంవత్సరాల అనుభవం ఉండాలి. ఖమ్మం రిజినల్ మేనేజర్ కార్యాలయంలో సెలక్షన్ ఉంటుం ది. సెలక్ట్ అయిన వారికి 15 రోజులు పా టు శిక్షణ, ఈ కాలంలో రోజుకు రూ.200తో పాటు భోజన వసతి ఉంటుందన్నారు.వివరాలకు 8125432301, 9391887069 అను నెంబర్ల ఫోన్ చేయాలని సూచించారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

దుమ్ముగూడెం ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్, కొత్తగూడెం ఓఎస్డీ పరితోష్ పంకజ్ మంగళవారం పరిశీలించారు. దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, సదుపాయాల పరిస్థితిపై ఆరా తీశారు.

టీచర్స్ ఛాయిస్ ఎవరో!?

(3వ పేజీ తరువాయి)

సర్వం సిద్ధం చేశారు. ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంగళవారం నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు మద్యం దుకాణాలను బంద్ చేశారు. పోలీసులు ఆంక్షలు విధించారు. బుధవారం ఎన్నికల సామగ్రిని పంపిణీ చేసి అయా పోలింగ్ కేంద్రాలకు సి బ్బంది ప్రత్యేక వాహనాల్లో పంపించనున్నారు.

ఖమ్మం జిల్లాలో ఓటర్ల వివరాలు..

పోలింగ్ కేంద్రాల వారీగా ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్సీ ఓటర్లు ఇలా ఉన్నారు. బోనకల్ 34, చింతకాని 36, ఏన్కూరు 75, కామేపల్లి 85, కల్లూరు 94, ఖమ్మంరూరల్ 488, ఖమ్మంఅర్బన్ (రిక్కాబజార్‌స్కూల్ ఆడిటోరియం)518, ఖమ్మంఅర్బన్ (రిక్కాబజార్‌స్కూల్ 10తరగతి తెలుగురూం) 511, ఖమ్మంఅర్బన్ (గవర్నమెంట్‌హైస్కూల్ రిక్కాబాజర్ ఇంగ్లీష్‌మీడియం 6బి) 487, ఖమ్మంఅర్బన్ గవర్నమెంట్ స్కూల్ 6ఏ ఇంగ్లీష్‌మీడియం తరగతి రిక్కాబజార్) 470, కొణిజర్ల 66, కూసుమంచి 66, మధిర 203, ముదిగొండ 35, నేలకొండపల్లి 55, పెనుబల్లి 63, రఘునాథపాలెం 41, సత్తుపల్లి 277, సింగరేణి 177, తల్లాడ 37, తిరుమలాయపాలెం 34, వేంసూరు 65, వైరా 113, ఎర్రుపాలెం 59 మంది ఓటర్లుఉన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో.. కొత్తగూడెం పోలింగ్ కేంద్రంలో 180 ఓట్లు, పాల్వంచ 247, చుంచుపల్లి 183, లక్ష్మీదేవిపల్లి 89, సుజాతనగర్ 63, జూలూరుపాడు 59, చంద్రుగొండ 17, అన్నపురెడ్డిపల్లి 20, అశ్వాపురం 37, ఆళ్లపల్లి 13, పినపాక 35, మణుగూరు 122, కరకగూడెం 19, ఇల్లెందు 218, టేకులపల్లి 134, గుండాల 13, భద్రాచలం 253, దుమ్ముగూడెం 61, చర్ల 51, ములకలపల్లి 26, బూర్గంపాడు 57, అశ్వారావుపేట 47, దమ్మపేట 76మంది ఓటర్లు ఉన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ లక్ష్యం పూర్తిచేయాలి

(3వ పేజీ తరువాయి)

కలిసి ఉమ్మడిగా ఏర్పాటు చేసుకొని ఒకే సారి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి దరఖాస్తులకు అనుమతులు జారీ చేయాలన్నారు. దరఖాస్తుదారులు ఇళ్ల స్థలాల ఎదుట రహదారి కొలతలు తక్కువగా చూపితే దరఖాస్తుదారుల నివాస స్థలాల్లో నుంచి రహదారుల వెడల్పు హద్దులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల అనుమతి ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం కొంతమేరా సులభతరం చేసిందన్నారు. ఒకే సారి మూడు శాఖలు క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లటం ద్వారా త్వరగా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని తెలిపారు. ఆర్డీవో నర్సింహారావు, ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు.

నెల్లూరులో వైభవంగా రామయ్య కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు నగరంలో భద్రాచలం సీతారామచంద్రస్వామి వారి కల్యాణం భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహించారు. భద్రాచలం నుంచి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి ఆధ్వర్యంలో రామయ్య ప్రచార రథం సోమవారం రాత్రి నెల్లూరు చేరుకుంది. మంగళవారం ఉదయం స్వామి వారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణదారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనంను భద్రాద్రి రామాలయ వైదిక సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి, పర్యవేక్షకులు అరుణ్ కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. అలాగే దాసాంజనేయస్వామి వారి ఆలయంలో అంజన్నకు మంగళవారం సందర్భంగా ప్రత్యేక అభిషేకం నిర్వహించారు.

179 కేజీల గంజాయి పట్టివేత

పట్టుబడ్డ గంజాయి విలువ రూ.90లక్షలు

41 గ్రాముల బంగారం కూడా స్వాధీనం

ఇద్దరు నిందితుల అరెస్టు.. ఖమ్మం జిల్లా చేగొమ్మ వద్ద ఘటన

కూసుమంచి, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా కూసుమంచి పోలీసులు భారీగా గంజాయి పట్టుకున్నారు. సుమారు రూ.90లక్షల విలువైన 179కేజీల గంజాయిని కారులో తరలిస్తుండగా చేగొమ్మ క్రాస్‌రోడ్డు వద్ద చేపట్టిన వాహన తనిఖీల్లో పట్టుబడింది. గంజాయితో పాటు 41గ్రాముల బంగారాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని తరలిస్తున్న కారును స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ఖమ్మం డీసీపీ ప్రసాదరావు తెలిపిన వివరాల ప్రకారం.. కూసుమంచి ఎస్‌ఐ నాగరాజు తన సిబ్బందితో కలిసి సోమవారం రాత్రి 8:30 గంటల ప్రాంతంలో మండలంలోని చేగొమ్మ క్రాస్‌రోడ్డు వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో ఒక కారు అనుమానాస్పదంగా కనిపించడంతో దాన్ని తనిఖీ చేశారు. కారులో ఇద్దరు వ్యక్తులతో పాటు ఎనిమిది బస్తాల్లో 90 పాకెట్ల గంజాయి ఉండటంతో దాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఈ గంజాయినీ ఖమ్మం మీదుగా కూసుమంచి వైపునుంచి పూణె తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. హైదరాబాద్‌లోని బోడుప్పల్‌కు చెందిన పల్లపు రఘు, నల్గొండ జిల్లా మిర్యాలగూడెం మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాజాపాష కలిసి కారు ట్రావెల్స్ నడుపుతూ ఒడిశాలోని బాబు, సుబ్బు, రామాంజనేయులు అనే వ్యక్తుల వద్ద గంజాయిని తక్కువ రేటుకు కొనుగోలు చేసి పూణేలోని సొహైల్ అనే వ్యక్తికి విక్రయించేందుకు తీసుకెళుతున్నట్లు విచారణలో నిందితులు అంగీకరించారని డీసీపీ తెలిపారు. నిందితుల నుంచి రూ.90లక్షల విలువైన సుమారు 179కేజీల గంజాయి, 41 గ్రాముల బంగారం, 9వేల నగదు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసునమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. అక్రమంగా మాదకద్రవ్యాలను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఖమ్మంరూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, కూసుమంచి సీఐ సంజీవ్, ఎస్‌ఐలు నాగరాజు, శ్రీధరాచారి తదితరులు పాల్గొన్నారు.

వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

చింతకాని, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): భర్త వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని రాజ్యాతండాకు చెందిన సోమ జ్యోతి(29), రామకృష్ణాపురం గ్రామానికి చెందిన సోమ నరేష్‌లు 13 ఏళ్ల క్రితం కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. నాలుగు నెలల నుంచి నరేష్ మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని భార్యను వేధిస్తున్నాడు. భర్త వేధింపులు తాళలేక సోమవారం సాయంత్రం ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి సోదరుడు వీరన్న మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ నాగుల్‌మీరా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఆళ్లపల్లి, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి) చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం ఆళ్లపల్లి మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని రాయిగూడెం గ్రామానికి చెందిన పూనెం బాలకృష్ణ(25)కు కొద్ది రోజులుగా రక్తపు విరోచానాలతో బాధపడుతున్నాడు. చికిత్స నిమిత్తం అతడిని కుటుంబ సభ్యులు ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అతడి పరిస్థితి విషమించి సోమవారం అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

రైలు కింద పడి వలస కూలీ ....

ఖమ్మంక్రైం, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): రైలుకింద పడి వలస కూలీ మృతి చెందిన సంఘటన మంగళవారం ఖమ్మం రైల్వేస్టేషన్ పరిధిలో జరిగింది. పశ్చిమబెంగాల్‌లోని వెస్ట్‌మిడ్నాపూర్ జిల్లాకు చెందిన జంటు కొటాల్ (40) రైల్వేస్టేషన్ మూడో ట్రాక్ నిర్మాణ పనులకు వలసకూలీగా పనిచేస్తున్నాడు. మంగళవారం దానవాయిగూడెం సమీపంలోని ఓ్రైలు కింద పడి మృతి చెందాడు. ఈవిషయం రైల్వే సిబ్బంది జీఆర్‌పీ పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలం వద్దకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. అనంతరం అన్నం శ్రీనివాసరావు సహకారంతో మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కాగా మృతునికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు.

ఐదు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



పోలీసులు పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని నారంవారిగూడెం సమీపంలోని వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. సమాచారం మేరకు ఎస్‌ఐ యయాతిరాజు తన సిబ్బంది కలిసి దాడులు నిర్వహించి మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్లను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చింతకాని, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చిన్నమండవ మున్నేటి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లును జగన్నాథపురం సమీపంలో పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. ట్రాక్టర్లను సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నాగుల్‌మీరా తెలిపారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడులు

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): అశ్వారావుపేటలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై మంగళవారం సాయంత్రం పోలీసులు దాడులు జరిపారు. పట్టణంలోని పేటమాలపల్లి సమీపంలో కొందరు పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు సీఐ కరుణాకర్ తన సిబ్బందితో దాడులు జరిపారు. దాడుల్లో 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. పేకాట రాయుళ్ల నుంచి 9 ద్విచక్ర వాహనాలు, ఏడు ఫోన్లు, రూ.14,440 నగదును స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

మిర్చి నిల్వలో జాగ్రత్తలు

రసాయన అవశేషాలుంటే ఎగుమతి కష్టం



ఖమ్మం వ్యవసాయం, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): మిరపపంటను ఎగుమతి చేయడానికి రైతులు వివిధ రకాల అవరోధాలు, కాయలపై పురుగుమందు అవశేషాలు అఫ్లోటాక్సిన్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను అధిగమించి, విదేశి మార్కెట్‌లో మంచి గిరాకీ పెంచేందుకు మిరపకోత అనంతరం పంట నిల్వలో రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలి.

కోత అనంతరం నిల్వ చేసే విధానం

పూర్తిగా ఎండిన మిరపకాయలను నిల్వ చేయటానికి తేమ లేనటువంటి, పొడి గోనె సంచులను ఉపయోగించాలి. ఎండు మిరప కాయలను గోనె సంచులలో నింపేటప్పుడు కాయలపై నీరు చల్లకూడదు. మిరపకాయలను నిల్వ చేసిన బస్తాలకు తేమ తగలకుండా అడుగున చాపలు లేదా వరిపొట్టు, కర్ర చెక్కలు లాంటివి పరచాలి. బస్తాల లాటుకు గోడలకు మధ్య 50-60 సెం.మీ దూరం ఉండేలా చూడాలి. అవకాశంఉన్న చోట శీతలీకరణ గిడ్డంగులలో నిల్వ చేస్తే కాయలు 8-10 నెలల వరకు రంగు, నాణ్యత కోల్పోకుండా ఉంటాయి. కాయలు మంచి రంగు రావడానికి నిషేదిత కృత్రిమ రంగులను వాడరాదు. కాయలు నిల్వచేసిన ప్రాంతానికి పురుగులు, ఎలుకలు నిల్వచేసిన ప్రదేశం దరిదాపులకు రాకుడదు. నిల్వచేసిన మిరపకాయలను అప్పుడప్పుడు ఎండబెడుతూ ఉండాలి.

అఫ్లోటాక్సిన్ సోకడానికి గల కారాణాలు

తేమ అధికంగా ఉన్న పరిస్థితుల్లో మిరపకాయ, మిరప పొడిలో ఆస్పర్జిల్లస్ అనే శిలీందం అభివృద్ధి చెంది అఫ్లోటాక్సిన్ అనే పదార్థాన్ని విడుదల చేస్తుంది. ఈ విషపదార్థం వల్ల కాలేయ సంబంధిత క్యాన్సర్ వ్యాధి సోకుతుంది అందువల్ల మిరప ఉత్పతుల్లో అఫ్లోటాక్సిన్ విషపదార్థాలు కలిగి ఉన్నట్లుతేలిన సందర్భాల్లో వాటిని ఇతర దేశాలు దిగుమతి చేసుకోవు.

అఫ్లోటాక్సిన్ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు

మిరప కాయలను కోయగానే ఆరోగ్యవంతమైన కాయల నుంచి తెగులు ఆశించిన, తాలువంటి, సరిగా తయారు కాని కాయల్నిముందుగానే జాగ్రత్తగా వేరుచేయాలి. కళ్ళాల్లో ఆరబెట్టిన కాయలు రాత్రివేళల్లో మంచు బారిన పడకుండా టార్పాలిన్ పట్టాలతో కప్పాలి. మిరప కాయలను 10-11 శాతం తేమ వచ్చేవరకు ఆరబెట్టాలి. కాయల్లో తేమ ఎక్కువగా వుంటే అఫ్లోటాక్సిన్ వృద్ధి చెందే అవకాశం ఉంటుంది. ఏ కోతకి ఆ కోత కాయలను వేరుచేసి నిల్వచేసుకోవాలి. గోనే సంచుల్లో నింపడానికి ముందు మిరప కాయల పై నీళ్ళు చల్ల రాదు. బాగా ఎండిన కాయలను మాత్రమే పొడి చేసి తేమ పీల్చని ప్లాస్టిక్ లేదా గాజు సీసాల్లోనే భద్రపరచాలి. అవసరంకి మించి పంటకు నీటి తడులు ఇవ్వరాదు. మిరప పంటపై కాయకుళ్లు, కాయతొలుచు పురుగులను సమర్థవతంగా అరికట్టక పోయిన అఫ్లోటాక్సిన్ సోకే ప్రమాదం ఉంది.

పురుగు మందుల అవశేషాలు

మిరప అధిక దిగుబడి సాధించాలనే లక్ష్యంతో రైతులు ఎక్కువగా నత్రజని ఆధారిత రసాయన ఎరువులను వేస్తున్నారు తద్వారా, పంటకు వచ్చే తెగుళ్ల, పురుగుల ఉధృతిని నివారించడానికి 20-25 సార్లు చీడపీడల మందులు పిచికారీ చేస్తున్నారు. మోతాదుకు మించి పురుగు మందులు అనేక సార్లు పిచికారీ చేయడం వల్ల పచ్చిమిరప, ఎండుమిరప కాయల్లో పురుగు మందుల అవశేషాలు ఉంటున్నాయి. విదేశీ మార్కెట్‌లో కొన్ని రకాల పురుగు మందుల అవశేషాలు ఉన్నట్లు తేలితే ఎగుమతులు నిషేధిస్తారు కనుక అనవసరంగా ఎక్కువ సార్లు పురుగు మందులు పిచికారీ చేయరాదు.

టెన్నిస్ పోరు.. రాకెట్ జోరు..



టెన్నిస్ ఆడుతున్న క్రీడాకారులు



ఖమ్మం స్పోర్ట్స్, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): నగరంలోని సర్దార్‌పటేల్ స్టేడియంలో జరుగుతున్న ఆల్ ఇండియా ఓపెన్ టెన్నిస్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. మంగళవారం 16 సింగిల్స్, 16 డబుల్స్ విభాగాలలో పోటీలను నిర్వహించారు. గత మూడు రోజులుగా జరుగుతున్న ఈ పోటీలలో టాప్ సీడెడ్ క్రీడాకారులు తలపడుతున్నారు. మ్యాచ్‌లు ఉత్కంఠగా కొనసాగుతున్నాయి. తెలంగాణకు చెందిన మెరిట్ ర్యాంకింగ్ క్రీడాకారులు విజయ దుందుభి మోగిస్తున్నారు. పోటీలను నిర్వాహకులు, జిల్లా టెన్నిస్ అసోసియేషన్ బాధ్యులు మద్దినేని వెంకటరమణ, చల్లపల్లి శ్రీనివాస్, డాక్టర్ అనిల్, డీవైఎస్‌వో సునిల్‌రెడ్డి తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

సింగరేణి డైరెక్టర్ (పా) నియామకం ఎప్పుడో..?

గత 26 రోజులుగా ఖాళీగా ఉన్న పోస్టు



కొత్తగూడెంటౌన్, ఫిబ్రవరి25 (ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థకు, కార్మికులకు సంబంధించి కీలకమైన డైరెక్టర్ (పా) పోస్టు నియామకం కాకపోవడం వల్ల సింగరేణిలో పరిపాలన వ్యవస్థ స్తంభించిపోయిందనే విమర్శలు వస్తున్నాయి. కార్మికులకు సంబంధించి పర్సనల్, వెల్ఫేర్, అడ్మినిస్ట్రేషన్ కార్యకలాపాలు చూసే డైరెక్టర్ (పా)పోస్టు గత 26 రోజులుగా ఖాళీగా ఉంది. డైరెక్టర్ (పా) పోస్టు కోసం పెద్ద ఎత్తున పైరవీలు జరుగుతున్నాయనే ప్రచారాలు సాగుతున్నాయి.

బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు డైరెక్టర్ (పా) పోస్టుకు ఐఎఎస్ అధికారిని నియమించే ఆనవాయితీ ఉండేది. ఐఎఎస్ అధికారుల పాలనలో సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల కార్మికులకు సంబంధించి పరిపాలన వ్యవస్థ పకడ్బందీగా నడిచిందని కార్మికసంఘాల నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ జోక్యం ఎక్కువ జరిగి సింగరేణి సంస్థకు సంబంధించిన డైరెక్టర్ (ఆపరేషన్స్), డైరెక్టర్ (ఫైనాన్స్)గా ఉన్న అధికారులే డైరెక్టర్ (పా)గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది దాటినప్పటికీ సింగరేణిలో అదేవిధంగా రాజకీయ జోక్యం పెరగడంతో డైరెక్టర్లే ఇంచార్జీలుగా డైరెక్టర్ (పా) విధులను నిర్వహిస్తున్న పరిస్థితులు నెలకొంటున్నాయి.

జనవరి 31 వరకు డైరెక్టర్ (పా)గా విధులు నిర్వహించిన వెంకటేశ్వరరెడ్డి పదవీకాలం మరికొంతకాలం ఉన్నప్పటికీ ఎక్స్‌టెన్స్‌న్ రాకపోవడం వల్ల డైరెక్టర్(పా) పదవీ ఖాళీగా ఉంది. సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్, డైరెక్టర్ (ప్రాజెక్టు అండ్ ప్లానింగ్) పోస్టులకు ఈ నెల ఇంటర్వ్యూలు నిర్వహించి ఇద్దరు డైరెక్టర్లను నియమించారు. డైరెక్టర్ ఆపరేషన్‌గా నియమితులైన ఎల్‌వీ. సూర్యనారాయణ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టర్ (ప్రాజెక్టు అండ్ ప్లానింగ్‌గా) నియమితులైన కొప్పుల వెంకటేశ్వర్లు గత నాలుగు రోజుల క్రితం బాధ్యతలు స్వీకరించిన విషయం విధితమే. డైరెక్టర్ (పా) పోస్టు మార్దం నియామకం పట్ల ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో పరిపాలన వ్యవస్థ అస్తవ్యస్థంగా మారిందని కార్మికసంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

ఆదివాసీల అరణ్య రోదన

జ్వరం వచ్చిన వ్యక్తిని జడ్డికట్టి 108 వద్దకు మోసుకువచ్చిన వైనం



జడ్డికట్టి మోసకొస్తున్న గ్రామస్థులు

కరకగూడెం, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న మారుమూల గ్రామాల ప్రజలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారు. ఏళ్లు గడుస్తున్నా వలస ఆదివాసీ గ్రామాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందని ద్రాక్షగానే మిగిలింది. మండలంలోని వలస ఆదివాసీ గ్రామాలకు రహదారులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని వలస ఆదివాసీ గ్రామం అయిన అశ్వాపురంపాడు గ్రామానికి చెందిన పొడియం సుధీర్ అనే వ్యక్తి కొన్ని రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. మంగళవారం అతడి పరిస్థితి విషమంగా ఉండడంతో గ్రామస్థులు 108 వాహనానికి సమాచారం అందించారు. కానీ ఆ గ్రామానికి రహదారి మార్గం లేకపోవడంతో గ్రామస్థులు మంచాన్ని జడ్డికట్టి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలోని ప్రధాన రహదారిపై ఉన్న 108 వాహనం వరకు మోసకుచ్చారు. అక్కడ నుంచి కరకగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో మణుగూరు తరలించారు. గతంలో కూడా ఓ గర్భిణికి పురిటి నొప్పులు వస్తుండటంతో గ్రామస్థులు జడ్డికట్టి మోసుకుచ్చిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం, పాలకులు, అధికారులు స్పందించి వలస ఆదివాసీ గ్రామాలకు రహదారులు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు.

చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలు

ఖమ్మం లీగల్, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలోని నెహ్రూనగర్‌కు చెందిన వి.విజయకుమార్ కి చెల్లని చెక్కు కేసులో సంవత్సరం జైలుశిక్షతో పాటు ఫిర్యాదుకు రూ.16 లక్షల 80వేలను నిందితు డు చెల్లించాలని ఖమ్మం రెండవ అదనపు ప్రథమశ్రేణి కోర్టు న్యాయాధికారి ఏపూరి బిందుప్రియ మంగళవారం తీర్పుచెప్పారు. కేసు వివరాలు.. ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీకి చెందిన కమతం కమల్ ఫిర్యాది వద్ద నిందితుడు తన వ్యాపార అవసరాల నిమిత్తం 2015లో రూ.10 లక్షలను అప్పుగా తీసుకొని అదేరోజు నిందితుడు ఫిర్యాదికి ప్రాంసరీనోటు రాయించి ఇచ్చినాడు. ఫిర్యాది తన రుణం తిరిగి చెల్లించమని ఒత్తిడిచేయగా 2018లో రూ.16లక్షల 80వేల చెక్కు జారీ చేసినాడు. అట్టిచెక్కును ఫిర్యాది తన బ్యాంక్ ఖాతాలో జమజేయగా నిందితుని ఖాతాలో సరిపడా నగదులేనందున తిరస్కరణకు గురైనది. ఫిర్యాది తన న్యాయవాది యాచవరపు గోవర్ధన్ ద్వారా లీగల్ నోటీసు జారీచేసి కోర్టులో ప్రైవేటు కేసు దాఖలుచేయగా కేసును విచారించిన న్యాయాధికారి నేరం రుజువు కావడంతో నిందితునికి శిక్ష విధిస్తూ తీర్పుచెప్పారు. ఇదే నిందితునికి మరో కేసులో కూడా సంవత్సరం జైలుశిక్షతోపాటు ఫిర్యాదికి 16 లక్షల 80వేల రూపాలయలు చెల్లించాలని ఇదే కోర్టు న్యాయాధికిరి తీర్పుచెప్పారు.

పోర్టల్ అలా... బ్యాంకులో ఇలా

చింతకాని, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): రైతుభరోసా పథకం అమలు గందరగోళంగా తయారైంది. రైతు భరోసాపై రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక వ్యవసాయశాఖ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. మండల పరిధిలోని నేరడ గ్రామానికి చెందిన రైతు కనకపూడి వెంకటేశ్వర్లుకు నేరడ రెవెన్యూ పరిధిలో పట్టాదారు ఖాతా నెం. 950లోని 334 సర్వే నెంబరులో 35 కుంటల వ్యవసాయభూమి ఉంది. ఈ నెల 20వ తేదీన రైతు బ్యాంకు ఖాతాలో రైతుభరోసా నిధులు రూ. 5,250 జమ అయినట్లు వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. 24వ తేదీన నగదు తీసుకుందామని బ్యాంకుకు వెళ్లగా ఖాతాలో రైతుభరోసాకు సంబంధించిన డబ్బులు ఏమి జమకాలేదని బ్యాంకు సిబ్బంది తెలపడంతో అవాక్కవడం రైతు వంతైంది. ఖాతాలో నగదు జమకాలేదని వ్యవసాయ అధికారులను రైతు ప్రశ్నించగా రెండు రోజులు వేచి చూడాలని తెలిపారన్నారు.



వివరాలు తెలుపుతున్న రైతు వెంకటేశ్వర్లు

ఈ-20 పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్



మాట్లాడుతున్న చందన్ కుమార్

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): ఈ-20 పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ బ్లెండ్ అయి ఉంటుందని, అందులో కొంచెం నీళ్లు కలిసినా 20 శాతం ఉన్న ఇథనాల్ నీళ్లుగా మారిపోతుందని సివిల్ సప్లయ్ జిల్లా అధికారి చందన్ కుమార్ అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటి పరిధిలోని సింహాద్రి నగర్ కాలనీలోని ఖమ్మంజిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియన్ భవనంలో ఈ-20 ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్‌పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన చందన్‌కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీపీసీఎల్ సేల్స్ ఆఫీసర్ కిషన్, ఐవోసీఎల్ సేల్స్ ఆఫీసర్ కిరణ్, అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వరప్రగడ రంగనాథ్, జనరల్ సెక్రటరీ కూరపాటి మంజుల, కోశాధికారి వజనెపల్లి శ్రీనివాస రవికుమార్, వైస్ ప్రెసిడెంట్ మోతుకూరి గోపాల రావు, డిస్ట్రిక్ అడ్వైజర్ నాగబత్తిని రవి, జాయింట్ సెక్రటరీ వెగ్గలం శ్రీనివాస్, దమ్మలపాటి నగేష్, ఈసీ మెంబర్స్ అద్దంకి విప్లవ్ కుమార్, బానోత్ రామ్మూర్తి, దిలీప్ రెడ్డి, డీలర్స్ రవికుమార్, పవన్, డ్యానియల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



అశ్వారావుపేట, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): అశ్వారావుపేట జ్యోతిరావు పూలే బాలుర పాఠశాలకు చెందిన అశోక్ రెడ్డి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేణుక రాణి అశోక్‌ను అభినందించి ప్రశంసాపత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అశోక్ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం అభినందనీయమన్నారు.

మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో ప్రతిభ



అభినందిస్తున్న ఏఎస్పీ

భద్రాచలం, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఇటీవల సికింద్రాబాద్‌లో జింఖానా క్రీడామైదానంలో జరిగిన ఏజో మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భద్రాచలానికి చెందిన కానిస్టేబుల్ కె.ప్రసాద్ ప్రతిభ చాటారు. జావిలిన్ త్రో, త్రిబుల్ జంప్‌లో రజత పతకం, 200 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం సాధించారు. ఈ క్రమంలో ప్రసాద్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎఎస్‌పీ విక్రాంత్ కుమార్‌సింగ్ ఎఎస్‌పీ కార్యాలయంలో అభినందించారు. అలాగే ప్రసాద్ తనకు శిక్షణ ఇచ్చిన కోచ్ గిరి, మాజీ ఆర్మీ అధికారి రవిరెడ్డి, జిమ్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో

10 మందికి గాయాలు

ముగ్గురి పరిస్థితి విషమం

మెరుగైన వైద్యం అందించాలని మంత్రి పొంగులేటి ఆదేశం

కూసుమంచి ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): మండలంలో మంగళవారం రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఈప్రమాదాల్లో పదిమందికి పైగా గాయపడగా అందులో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాయకన్‌గూడెం పెట్రోలు వద్ద కూలీలతో వెళుతున్న ఆటోను కారు ఢీకొట్టింది. హైవే అండర్‌పాస్ నుంచి వేగంగా వస్తున్న కారు డ్రైవరు ఆటోను ఢీకొట్టాడు. ఈప్రమాదంలో బీ.పద్మ, సారమ్మ, జీ.పద్మ ముగ్గురుకి తీవ్రగాయాలయ్యాయి. మరో ఏడుగురు స్వల్పగాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను నేషనల్ హైవేసిబ్బంది తమ వాహనాల్లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నాయకన్‌గూడెం వద్ద ఆటో ప్రమాద ఘటన తెలుసుకున్న రాష్ట్ర రెవెన్యూశాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఫోన్‌లో ఆదేశించారు.

అదేవిధంగా ఖమ్మం-సూర్యాపేట జాతీయ రహదారిపై కూసుమంచి మండలం జుజ్జులరావుపేట అన్నపూర్ణ హోటల్ వద్ద బైకును అశోక్ లీలాండ్ వాహనం ఢీకొట్టింది. ఈప్రమాదంలో నల్గొండ జిల్లా గుర్రంపాడు మండలం కొప్పోలు గ్రామానికి చెందిన మేకల అనిల్ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ఎన్‌హెచ్ సిబ్బంది మెరుగైన వైద్యం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కూసుమంచి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



క్షతగాత్రులను 108వాహనంలో ఖమ్మం తరలిస్తున్న దృశ్యం



విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు: ఎస్ఈ

నేలకొండపల్లి,ఫిబ్రవరి25 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడి విద్యుత్ వినియోగదారులు, ముఖ్యంగా రైతులు ఇబ్బందులు పడకుండా చూసేందుకు వివిధ విద్యుత్ సబ్-స్టేషన్లను అనుసంధానం చేస్తున్నట్లు విద్యుత్ ఎస్ ఈ (ఆపరేషన్స్) సురేంద్ర చెప్పారు. ముదిగొండ మండలం మాధాపురం విద్యుత్ సబ్-స్టేషన్ నుంచి నేలకొండపల్లి మండలం చెన్నారం 33/11కేవీ విద్యుత్ సబ్-స్టేషన్‌కు అనుసంధానం చేసిన ఇంటర్ లింకు లైనును ఎస్ఈ మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ముదిగొండ మండలం మాదాపురం 33కేవి విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి, చెన్నారం 33/11 కేవి విద్యుత్ సబ్‌స్టేషన్‌కు ఇంటర్ లింకు లైనును వేసి, అనుసంధానం చేయటం వలన, నాణ్యమైన విద్యుత్‌ను అందించగలుగుతామన్నారు.

కేఎంసీ ఉద్యోగులకు 'గుర్తింపు'

- రెగ్యులర్ ఉద్యోగులకు గ్రీన్
- అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆరెంజ్
- కార్డులు పంపిణీ చేసిన కమిషనర్ అభిషేక్ అగస్త్య



గుర్తింపు కార్డు ఉద్యోగులతో కమిషనర్ అగస్త్య

ఖమ్మం సంక్షేమ విభాగం, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగర పాలక సంస్థలో పారదర్శక పరిపాలన మెరుగు పర్చేందుకు కమిషనర్ అభిషేక్ అగస్త్య నిర్ణయం తీసుకుంటున్నారు. ఇందులో బాగంగా మంగళవారం కేఎంసీలోని ఉద్యోగులకు కార్పొరేట్ స్థాయిలో గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. రెగ్యూలర్ ఉద్యోగులకు గ్రీన్ కలర్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు అరెంజ్ కలర్ తో గుర్తింపు కార్డులు, ట్యాగ్‌లను పంపిణీ చేశారు. ప్రతి ఉద్యోగి విధుల సమయంలో తప్పినిసరిగా ట్యాగ్‌లతో కూడిన గుర్తింపు కార్డులను మెడలో ఉంచుకొని విధులు నిర్వహించాలని కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశించారు. కేఎంసీకి రెగ్యూలర్‌గా వచ్చే కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశించారు. కాగా తాము విధులు ముగించుకొని రాత్రి సమయంలో ఇంటికి వెళ్లే సమయంలో పోలీసులు, ఇతరులు నిలుపుదల చేస్తే కేఎంసీ గుర్తింపు కార్డుల ఉపయోగం ఎంతో ఉంటుందని కేఎంసీ ఉద్యోగులు కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అసిస్టెంట్ మునిసిపల్ కమిషనర్‌శ్రీ హ్మాద్ షఫీ ఉల్లా, ఐటీ ఇంచార్జీ సందీప్ పాల్గొన్నారు.

వెయ్యి ఎస్‌హెచ్‌జీల లక్ష్యం

- ఖమ్మంలోనే 800, వైరా, మధిర, సత్తుపల్లిలో 200 సంఘాలు
- ఇప్పటికే 200 ఆన్‌లైన్ పూర్తి
- మెప్మాలో ఉరుకులు, పరుగులు
- మహిళా ఆర్థిక స్వావలంబనలో ముందున్న ఖమ్మం
- గతేడాది రూ.168కోట్ల మెప్మా రుణాల పంపిణీ లక్ష్యం పూర్తి చేస్తాం
- ప్రాజెక్టు డైరెక్టర్ మహేందర్

ఖమ్మం సంక్షేమ విభాగం, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): పట్టణ ప్రాంతాల్లో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించటంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ద్వారా ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కార్యాచరణ చేస్తోంది. మారుతున్న కాలంతో పాటుగా పట్టణాల విస్తరణ జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు ఉపాధి కోసం కుటుంబాలు తరలి వస్తుండగా ఆయా కుటుంబాల్లోని మహిళలను గుర్తించి వారికి ఆర్థిక తోడుగా నిలిచేందుకు జిల్లాలో మెప్మా ఎప్పటికప్పుడు ముందడుగు వేస్తోంది. గతేడాది లక్ష్యానికి మించి బ్యాంకు రుణాలను అందించిన మెప్మా ఈ సంవత్సరం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదేశాలతో మరో వెయ్యి నూతన సంఘాల ఏర్పాటుకు ముందుకు వెళుతోంది.

గతేడాది రూ.168 కోట్ల రుణాల పంపిణీ

పట్టణ ప్రాంతాల్లోని రేషన్‌కార్డు కలిగిన మహిళలకు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి మెప్మా ఆధ్వర్యంలో రుణాలను అందిస్తున్నారు. ఖమ్మంలో 4,043 మహిళా స్వయం సహాయక సంఘాల్లో 39,700 సభ్యులు, సత్తుపల్లిలో 519 సంఘాల్లో 4,943 సభ్యులు, వైరాలో 579 సం ఘాల్లో 5,749 సభ్యులు, మధిర 565 సంఘాల్లో 5,524 సభ్యులు, జిల్లా వ్యాప్తంగా 5,706 సం ఘాల్లో 55,916 మహిళ సభ్యులకు మెప్మా పరిధి లో ఇప్పటి వరకు రుణాలను పొందుతున్నారు. గతేడాది జిల్లాలో మెప్మా పరదిలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.161 కోట్లు రుణాల లక్ష్యం కాగా రూ.168 కోట్లు బ్యాంకు రుణాలను పంపిణీ చేశారు. 104.4శాతం లక్ష్యం సాధించి రాష్ట్ర స్థాయిలోనే గుర్తింపును పొందారు.

వెయ్యి నూతన సంఘాల లక్ష్యం

గత బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారితకు నిధుల గణనీయంగా పెంచింది. దీంతో పాటుగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల ఎంపికలో కొన్ని అనుకూల మార్పులు చేశారు. గత నెలలో ఖమ్మం నగరంలో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ టేకులపల్లిలో పర్యటిస్తూ ఓ మహిళను మీరు ఎస్‌హెచ్‌జీలో ఉన్నారా అడగగా వారు లేరని సమాధానం చెప్పారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా ప్రాంతంలో మెప్మా 5 మహిళా స్వయం సహాయక సంఘాల్ని వారం రోజులు లోపుగానే ఏర్పాటు చేసింది. గతంలో వివాహం జరిగిన మహిళలకే సంఘం సభ్యులుగా అవకాశం ఉండేది. కానీ తాజా నిబంధనల మేరకు 18ఏళ్ల పైబడిన ప్రతి యువతి, మహిళా వివాహంతో సంబంధం లేకుండా ఎస్‌హెచ్‌జీ సభ్యురాలిగా చేరేందుకు సడలింపు చేశారు. దీంతో పాటుగా ఇటీవల కాలంలో



ఎస్‌హెచ్‌జీ సమావేశం

పట్టణాలకు జనాభా వలసలు పెరగటంతో ఆయా కుటుంబాల మహిళలపై గత వారం మెప్మా ఆధ్వర్యంలో సర్వేలు నిర్వహించారు. దీంతో ఖమ్మంలో 800, వైరా, మధిర, సత్తుపల్లిలో మరో 200 నూతన సంఘాలను ఏర్పటు చేసేందుకు మెప్మా సీవోలు, ఆర్పీలు గత వారం రోజులుగా సంఘాల ఏర్పాటులో పరుగులు తీస్తున్నారు. ఇప్పటికే 200 సంఘాలను ఆన్‌లైన్ పూర్తి చేశారు. మార్చి 31లోపుగా వెయ్యి సంఘాలను నిర్మాణం చేసేందుకు పీడీ మహేందర్, డీఎంసీ సుజాత, టీఎంసీ గుడిపూడి సుజాతరాణి ఆధ్వర్యంలో సీవోలను క్షేత్రస్థాయిలో తిప్పుతున్నారు.

లక్ష్యం పూర్తి చేస్తాం..

మహేందర్, ప్రాజెక్టు డైరెక్టర్

మార్చి 31 వరకు వెయ్యి సంఘాలు పూర్తి చేయాలని లక్ష్యంతో ఉన్నాం. ఇప్పటికే సర్వే పూర్తి చేశాం. అర్హత కలిగిన మహిళల పేర్లు కూడా నమోదు చేశాం. 200 సంఘాల బ్యాంక్ ఆన్‌లైన్ పూర్తి జరిగింది. 18ఏళ్ల పైబడిన యువతీలు ఎస్‌హెచ్‌జీలుగా చేరేందుకు అవకాశం ఉంది.

వైభవంగా మహా అన్నాభిషేకం



అన్నాభిషేకంలో పాల్గొన్న భక్తులు

కూసుమంచి, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): కూసుమంచిలోని ప్రసిద్ధ గణపేశ్వరాలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని మంగళవారం మహా అన్నాభిషేకం కార్యక్రమం వైభవంగా జరిగింది. అన్నంతో మహాశివుడిని ఘనంగా అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శివనామస్మరణ మార్మోగింది. అనంతరం ఆలయ పూజారి శేషగిరిశర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈవో శ్రీకాంత్, ధర్మకర్తల మండలి చైర్మన్ రేల ప్రదీప్‌రెడ్డి, ఆలయ పునర్జీవకర్త సాధు ప్రతాపరెడ్డి దంపతులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత పోస్టర్ ఆవిష్కరణ



ఖమ్మం సంక్షేమ విభాగం, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో రూపొందించిన ఆర్థిక అక్షరాస్యత పోస్టర్‌ను మంగళవారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య అవిష్కరించారు. మంగళవారం ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో కార్యక్రమం జరిగింది. లీడ్ బ్యాంకు మెనేజరు శ్రీనివాసరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లా పాల్గొన్నారు.

'న్యూ విజన్'లో ఘనంగా ఫేర్‌వెల్ డే



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఖమ్మం ఖానాపురంహవేలి, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): నగరంలోని న్యూవిజన్‌లో బుధవారం 10వ తరగతి విద్యార్థుల ఫేర్‌వెల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విద్యా సంస్థల చైర్మెన్ సిహెచ్‌జీకె ప్రసాద్ హాజరై మాట్లాడారు. విద్యను అభ్యసించే ప్రయాణంలో 10వ తరగతి మైలురాయి అనీ, దీనిని దాటే సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రణాళికతో చదివితే మంచి మార్కులు సాధిస్తారని అన్నారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతి ఏడాదీ ఉత్తమ గ్రేడ్ పాయింట్లతో తెలంగాణ రాష్ట్రంలోనే న్యూవిజన్ బెస్ట్ పాఠశాలగా నిలిచిందన్నారు. అకాడమిక్ డైరెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఎదగాలంటే మొదటగా ఎదుర్కొబోయే 10వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో విజయం సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అబాద్ అలీ, డైరెక్టర్ గోపీచంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఒలంపియాడ్‌లో 'రెజోనెన్స్ శ్రీనగర్' ప్రతిభ



విద్యార్థినులను అభినందిస్తున్న పాఠశాల డైరెక్టర్

ఖమ్మం ఖానాపురంహవేలి, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): నగరంలోని రెజోనెన్స్ శ్రీనగర్‌కాలనీ పాఠశాల విద్యార్థులు ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలో పాల్గొని జిల్లా టాపర్లుగా నిలిచారని పాఠశాల డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కృష్ణవేణి తెలిపారు. జిల్లా స్థాయిలో టాపర్లుగా పాఠశాల విద్యార్థులు జస్మిత, భువనచంద్రలు నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులను అభినందించారు.

ఘనంగా వికాస్ పాఠశాల వార్షికోత్సవం

ఖమ్మం ఖానాపురంహవేలి ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): నగరంలోని వికాస్ పాఠవాల 5వ వార్షికోత్సవ వేడుకలు నగరంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, పాఠశాల కరస్పాండెంట్ లావణ్య, డివిజన్ కార్పోరేటర్ మంజుల, ట్రస్మా అధ్యక్షుడు కాంతారావు, ఫెమా కన్వీనర్ ముప్పా శ్రీనివాసరావు హాజరై జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

ఖమ్మంచర్చికాంపౌండ్, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): రోజురోజుకు వేసవి ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో తాగునీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సలాం పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మం నగరంలోని లెనిన్‌నగర్‌లో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

8న రామలింగేశ్వరస్వామి కల్యాణం

కామేపల్లి, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): పండితాపురం గ్రామంలోని రామలింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సం ప్రతి యేటా నిర్వహించే విధంగా మార్చి 8న నిర్వహిస్తున్నట్లు డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు తెలిపారు. మంగళవారం కరపత్రాల ఆవిష్కరించి మాట్లాడారు.

ఇళ్ల సాధన కోసం ఆందోళనలు

ఖమ్మంచర్చికాంపౌండ్, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నియోజకవర్గంలోని ఇళ్లస్థలాల సాధన కోసం దశలవారీగా పోరాటమే ఏకైక మార్గమని జర్నలిస్టు యూనియన్ల నిర్ణయించారు. మూడు యూనియన్ల స్టీరింగ్ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు.

ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలి

- పులి సరోత్తమరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి
- ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు తాండ్ర వినోదరావు

ఖమ్మంబైపాస్‌రోడ్, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): మూడు డీఏలు పెండింగ్‌లో ఉంచిన గత ప్రభుత్వాన్ని ఇంటి పంపిన ఉపాధ్యాయులు 5 డీఏలు పెండింగ్‌లో ఉంచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా తగిన గుణపాఠం చెప్పాలని బీజేపీ రాష్ట్రనాయకులు, ఖమ్మం జిల్లా బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాస్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు తాండ్ర వినోదరావు అన్నారు. నగరంలోని జిల్లా బీజేపీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి పులి సర్వోత్తమరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత ఎన్నికల్లో సమస్యలు తీరుస్తామని, హామీలు ఇచ్చిన ఎందరో అభ్యర్థులను మండలికి పంపించారని సమస్యను పక్కనబెట్టి వారి పబ్బం గడుపుకున్నారన్నారు. జీవోనెం.317 వల్ల చెల్లాచెదురైనా స్థానిక ఉద్యోగులను సొంత జిల్లాలకు పంపిస్తామని సబ్ కమిటీ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఏమి చేసిందో ఆలోచన చేయాలని, గతేడాది పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు కావాల్సిన బెనిఫిట్లు సైతం ప్రభుత్వం విడుదల చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. స్థానికత ఆధారంగా జీవో 317 వల్ల నష్టపోయిన ప్రతి అభ్యర్థిని తమసొంత జిల్లాలకు తీసుకువచ్చేందుకు కృషిచేస్తామన్నారు. జరగబోయే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు అత్యధిక బెజారిటీతో గెలవబోతున్నారన్నారు. ఉపాధ్యాయ, మేధావులు విజ్ఞతతో ఆలోచించి బీజేపీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటువేయాలని కోరారు. మండలిలో ఒక గొంతుకగా సర్వోత్తమరెడ్డి ఉపాధ్యాయ వాణి వినిపిస్తారన్నారు ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈవీ రమేష్, కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, శ్యాంరాథోడ్, మంద సరస్వతి, ఖమ్మం అసెబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, కిరణ్, శైలేష్‌రెడ్డి, నరేష్, కుమిలి శ్రీనివాస్, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుభాష్‌రెడ్డి

అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలి

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న ఎంఎల్‌సీ అలుగుబెల్లి నర్శిరెడ్డిని మరోసారి ఎంఎల్‌సీగా గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి పిలుపునిచ్చారు. ఏదులాపురం మున్సిపాలిటి పరిదిలోని పెద్దతండాలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఎస్‌బీఐటీలో ఆకట్టుకున్న ప్రాజెక్ట్ ఎక్స్‌పో



జ్యోతిప్రజ్వలన చేస్తున్న కళాశాల చైర్మన్ కృష్ణ

ఖమ్మం ఖానాపురంహవేలి, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): నగరంలోని ఎస్‌బీఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నిర్వహించిన ప్రాజెక్ట్ ఎక్స్‌పో 2025 ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఇన్నోవెవ్ సెంట్రిక్ డైరెక్టర్ రాజశేఖర్, కళాశాల చైర్మెన్ కృష్ణ హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి ప్రాజెక్టులు పని చేస్తాయన్నారు. మొత్తం 80 ప్రాజెక్టులు ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ డాక్టర్ జి.ధాత్రి, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, డైరెక్టర్లు గుండాల ప్రవీణ్‌కుమార్, గంథం శ్రీనివాసరావు, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



గవర్నర్‌తో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

ఖమ్మం ఖానాపురంహవేలి, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): నగరంలోని మల్లెమడుగు ప్రభుత్వ పాఠశాల ఆరవ తరగతి విద్యార్థులు 60 మంది బుధవారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను రాజ్‌భవన్‌లో కలిశారు. విద్యార్థులు గీసిన గవర్నర్ చిత్రపటాన్ని బహుమతిగా అందించారు. విద్యార్థులతో గవర్నర్ కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం విద్యార్థులకు స్నాక్స్ ఏర్పాటు చేసి రాజ్‌భవన్ తిలకించేందుకు ఏర్పాటు చేశారు. పీఎంశ్రీలో భాగంగా రాజ్యాంగ సంస్థలు, శాస్త్ర పరిశోధన సంస్థలు, ఫ్యాక్టరీలో జరిగే ఉత్పత్తులను పరిశోధనలు తెలుసుకోవటం కోసం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అడిషనల్ కలెక్టర్ శ్రీజ ప్రత్యేక శ్రద్ధతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారని జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ అధికారి రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి తెలిపారు.


నేడు మహాశివరాత్రి.. ఉత్సవాలకు ఏర్పాట్లు

ఖమ్మం ఖానాపురంహవేలి, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): మహా శివరాత్రి పర్వదినాన్ని బుధవారం జరుపుకోనున్నారు. వేడుకలకు నగరంలోని శివాలయాలు ముస్తాబయ్యాయి. భక్తులు వేకువజాము నుంచే ఆలయాలకు తరలిరానున్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. రాత్రి నిర్వహించే శివ పార్వతుల కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఖమ్మం నగరంలో బ్రాహ్మణబజార్ శివాలయం, గుంటుమల్లేశ్వరస్వామి ఆలయం, కైకొండాయిగుడెం కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం, ఇండస్ట్రీయల్ ఏరియాలో విశాలక్ష్మి సమేత కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం, ఎస్పీ ఆఫీస్ రోడ్డు శివాలయం తోపాటు పలు శివాలయాల్లో ఏర్పాట్లను పూర్తి చేశారు.. భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసి దర్శనాలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. బుధవారం తెల్లవారుజామున ఒంటి గంట నుంచే శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించనున్నారు. రాత్రి 12 గంటలకు శివ పార్వతులు కల్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. భక్తులు జాగారంతో స్వామి కల్యాణంలో పాల్గొంటారు. నగరంలోని గుంటుమల్లేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి రామకోటేశ్వరరావు తెలిపారు. ఇండస్ట్రీయల్ ఏరియాలోని విశాలక్ష్మి సమేత కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో బుధవారం మహా రుద్రాభిషేకం, ప్రత్యేక అర్చనలు, రాత్రి 7 గంటలకు స్వామి వారి కల్యాణం, పల్లకిసేవ, నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి తెలిపింది. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షుడు నాగండ్ల కోటేశ్వరరావు తెలిపారు.

నేలకొండపల్లిలో..

నేలకొండపల్లి: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా శివాలయాలు ముస్తాబయ్యాయి. శివరాత్రి జాతర నిర్వహించటానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసారు. నేలకొండపల్లిలోని ఉత్తరేశ్వరస్వామి, భీమేశ్వరస్వామి, శ్రీవైద్యనాధస్వామి దేవాలయాలు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను చేసారు. శ్రీవైద్యనాధస్వామి ఆలయం వద్ద శివరాత్రిని పురస్కరించుకుని మైలలు తీర్చుకోవటానికి ఖమ్మంతో పాటుగా చుట్టుపక్కల జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివస్తారు.

శివాలయాల వద్ద శివపార్వతుల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా జరుపుతారు. వైద్యనాధ స్వామి ఆలయం వద్దకు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారు. ముజ్జుగూడెం, అనాసాగరం, సదాశివపురం గ్రామాలకు ట్రాఫిక్ భారీగా నిలిచిపోతుంది. నేలకొండపల్లిలో శివరాత్రి జాతర వైభవంగా జరుగుతుంది. ఇందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు.



వేడుకలకు సిద్ధమైన ఎస్పీ ఆఫీసు రోడ్డు శివాలయం



హరహర..మహాదేవ



సత్తుపల్లిరూరల్‌లో...

ముదిగొండ, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ముదిగొండ మండలం వల్లాపురం గ్రామంలోని మల్లికార్జునస్వామి ఆలయంలో జరిగే శివరాత్రి జాతరకు ఏర్పాట్లు పూర్తిచేశారు. మంగళవారం ఆలయాన్ని సీఐ మురళి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

తల్లాడలో...

తల్లాడ, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): తల్లాడలోని గంగాపార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం, మిట్టపల్లిలోని మల్లికార్జునస్వామి దేవాలయం, నూతనకల్‌లోని నాగకమలేశ్వరస్వామి దేవాలయాల్లో మహాశివరాత్రి వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేశారు.

కొణిజర్లలో.

కొణిజర్ల, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న ఆలయాలు శివపార్వతుల కల్యాణం కోసం ముస్తాబయ్యాయి. కొణిజర్ల, పల్లిపాడు, తనికెళ్ల గ్రామాలలో ఆలయాలను విద్యుత్‌కాంతులతో శివరాత్రి కోసం తీర్చిదిద్దారు. పల్లిపాడు, కొణిజర్ల గ్రామాలలో ప్రతిశివరాత్రి జాతర జరుగనున్నది.

కారేపల్లిలో...

కారేపల్లి, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పురాతన శివాలయంతో పాటు లింగంబంజార, మాణిక్యారం, చీమలపాడు, గేటుకారేపల్లి, ఉసిరికాయలపల్లి గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో శివపార్వతుల కల్యాణం నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు అన్నిఏర్పాట్లు పూర్తి చేశారు. అదే విధంగా పోలంపల్లి గ్రామంలో కోటిలింగాల జాతరకు అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు ఆలయ చైర్మన్ అలెం వెంకటేశ్వర్లు తెలిపారు.

సత్తుపల్లిరూరల్‌లో...

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలో పురాతన శైవక్షేత్రాలైన కాకర్లపల్లి, బేతుపల్లి, తుంబూరు శివాలయాలతో పాటు బుగ్గపాడులోని శ్రీ విశ్వధర్మక్షేత్రం, గుడిపాడు, సదాశివునిపేట, వెంగళరావు నగర్‌లోని శివాలయాలలో ప్రత్యేక పూజలలో భక్తులు పాల్గొనున్నారు.



కారేపల్లిలో..

మధిరటౌన్‌లో..

మధిరటౌన్, ఫిబ్రవరి23(ఆంధ్రజ్యోతి): మధిరలోని శ్రీగంగా పార్వతీ సమేత శ్రీ మృత్యుంజయ స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే తిరునాళ్ల మంగళవారం దేవాలయంలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహనరావు, అర్చకులు రాయప్రోలు సత్యనారాయణ భక్తులు పాల్గొన్నారు.



తల్లాడలో రామలింగేశ్వరస్వామి దేవాలయం



ముదిగొండలో మల్లికార్జునస్వామి ఆలయం



కొణిజర్లలో..



మధిరటౌన్

బాధిత కుటుంబాలకు ఎంపీ రఘురాంరెడ్డి పరామర్శ



అనంతరామయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ రఘురాంరెడ్డి

ఏన్కూరు, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): జిల్లా కాంగ్రెస్ పార్టీనాయకుడు గుత్తా వెంకటేశ్వరరావును ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పరామర్శించారు. గుత్తా వెంకటేశ్వరరావు తండ్రి అనంతరామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం జన్నారం గ్రామంలో ఎంపీ గుత్తా కుటుంబసభ్యులతో మాట్లాడారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు స్వర్ణ రామారావును పరామర్శించారు. ఈకార్యక్రమంలో టీఎస్ఐడీసీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, మార్క్‌ఫెడ్ రాష్ట్ర మాజీవైస్‌చైర్మన్ బొర్రా రాజశేఖర్, విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీచైర్మన్‌మానుకొండ రాధాకిషోర్, వైరా మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావు, మండల పార్టీ అధ్యక్షుడు స్వర్ణనరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): కొణిజర్లలో ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి మంగళవారం పర్యటించారు. కాంగ్రెస్ జిల్లా నాయకుడు సూరంపల్లి రామారావు ఎంపీని ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీ ఇటీవల మృతి చెందిన కొణిజర్లకు చెందిన కొనకంచి రోజమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర మాజీ వైస్‌చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మునిసిపల్ చైర్మన్ సూతగాని జైపాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్డే నారాయణరావు, కోసూరి శ్రీను, పరికపల్లి శ్రీను, కొనకంచి మోష, రాయల పుల్లయ్య, గడల నరేంద్రనాయుడు, రంజిత్, శేషగిరి, చెరుకుమల్లి రవి తదితరులున్నారు.

తల్లాడ, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కుర్నవల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన శీలం పిచ్చిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో ఐడీసీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, నాయకులు కొమ్మినేని ప్రభాకర్‌రావు, టి.శేషగిరిరావు, గోవిందు శ్రీనివాసరావు, దీవెల కృష్ణయ్య పాల్గొన్నారు.

భక్తాంజనేయస్వామి ఆలయంలో అన్నదానం

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో భక్తులు మంగళవారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన బొంతు కృష్ణారావు, ఉమా, ఈకల్ప శంకర్రావు, వరలక్ష్మి, నడిపల్లి సూర్యనారాయణ, సోమవరపు రాజు, భ్రమరాంబలు ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాగళ్ల ప్రసాద్, కొప్పుల రజిని, పవన్, సామ్రాజ్యం, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మట్టూరి కమలమ్మకు

డిప్యూటీ సీఎం భట్టి నివాళి

వైరా, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సిరిపురం గ్రామంలో సోమవారం రాత్రి మృతిచెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మట్టూరి వెంకటేశ్వరరావు మాతృమూర్తి మట్టూరి కమలమ్మ(80)భౌతిక కాయానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ నివాళులర్పించారు. కమలమ్మ భర్త దివంగత సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మట్టూరి వీరయ్య పార్టీకి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. కమలమ్మ కుమారుడు వెంకటేశ్వరరావు, కుమార్తెలు ఇతర కుటుంబసభ్యులను పరామర్శించారు. హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, వైరా, కొణిజర్ల మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, వడ్డే నారాయణ, పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతరాములు, నాయకులు మచ్చా బుజ్జి, మట్టూరి నాగేశ్వరరావు, గాలి శ్రీనివాసరావు, రాంపూడి రోశయ్య, బొళ్ల గంగారావు, పాలేటి నర్సింహారావు, పమ్మి అశోక్, చప్పిడి వెంకటేశ్వరరావు నివాళులర్పించారు.



కమలమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న భట్టి

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

» ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్

వైరా, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని స్నానాల లక్ష్మీపురంలో ఉన్న పుణ్యక్షేత్రమైన శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో మూడురోజులపాటు జరుగనున్న శివరాత్రి జాతర ఏర్పాట్లను వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ మంగళవారం పరిశీలించారు. నూతనంగా బీవీమల్లు రహదారి పేరిట జరుగుతున్న రోడ్డు పనులను ఆయన పరిశీలించి ప్రజలకు అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, యడ్లపల్లి వీరయ్యచౌదరి, దొడ్డా పుల్లయ్య, మల్లు రామకృష్ణ, పమ్మి అశోక్, పఠాన్ జాన్, ధరావత్ శంకర్, మధు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

'బేటీ బచావో బేటీ పడావో' దశాబ్ది ఉత్సవాలు

కల్లూరు, ఫిబ్రవరి25 (ఆంధ్రజ్యోతి): కల్లూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మంగళవారం బేటీ బచావో బేటీ పడావో దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భగా నిర్వహించిన సమావేశంలో మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త స్రమీన్ మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098, బొమ్మ ద్వారా పిల్లలకు సేఫ్ టచ్, అన్‌సేఫ్ టచ్ గురించి వివరించారు. బాలకార్మికులు, బాల్యవివాహాల వలన వారి చదువులు ఆగిపోవడమే కాకుండా, తగిన ఉపాధి అవకాశాలు లేక పేదరికాన్ని అనుభవించవలసి వస్తుందన్నారు. బాలలపై లైంగిక వేధింపులు, పిల్లలకు కెరీర్ కౌన్సిలింగ్ గురించి స్రమీన్ అవగాహన కల్పించారు. బాలికలు, సిబ్బందితో ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురకుల విద్యాలయ ప్రిన్సిపాల్ కనకదుర్గ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలి'

చింతకాని, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): వేసవి దృష్టిలో ఉంచుకుని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు మండల పరిధిలోని కొదుమూరు సబ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన అదనపు బ్రేకర్‌ను డీఈ నంబూరి రామారావు మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈ బద్రు పవర్, ఏడీఈలు రమేష్, తిలక్, ఏఈలు శ్రీధర్, ఉమమహేశ్వరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైరాలో....

వైరా, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలో మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని ప్రత్యేకంగా రెండు ట్రాన్స్‌ఫార్మర్లను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌కో వైరా డీఈ బి.శ్రీనివాసరావు మంగళవారం ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించారు. ఏడీఈ కిరణ్‌కుమార్, ఏఈలు పి.సుందర్‌కుమార్, పాలేటి వెంకటసాయి, మాజీ ఉపసర్పంచ్ మల్లు రామకృష్ణ, ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ దొడ్డా పుల్లయ్య, నూతి వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

కల్లూరు, ఫిబ్రవరి25 (ఆంధ్రజ్యోతి) కల్లూరు మండల పరిధిలోని కొర్లగూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం జీవీ మాల్ యాజమాన్యం వారు విద్యార్థులకు దుస్తులు వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్‌ఎం చక్రవర్తి చేతుల మీదగా విద్యార్థులందరికీ దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమలో ఉపాధ్యాయులు కె. విజయ్‌కుమార్, రాంబాబు, కృష్ణబాబు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయాలి

» సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు జమ్ముల జితేందర్‌రెడ్డి

బోనకల్, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు జమ్ముల జితేందర్‌రెడ్డి సూచించారు. బోనకల్‌లో మంగళవారం నిర్వహించిన ఆ పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా, మండల నాయకులు దండి సురేష్, తోట రామాంజనేయులు, యంగల ఆనందరావు, తూము రోషన్ కుమార్, జక్కుల రామారావు, ఆకేన పవన్, మాతంగి శ్రీనివాసరావు, మడుపల్లి వెంకటేశ్వర్లు, తోటపల్లి ఆనందరావు తదితరులున్నారు.

ఏనుగుకుంట చేపల చెరువు పరిశీలన

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సిద్దారం ఏనుగుకుంటలో ఈనెల 23న 2క్వింటాళ్ల చేపలు మృత్యువాతకు గురైన విషయం తెలిసిందే.. మంగళవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు చెరువును సందర్శించారు. చేపలు ఎలా చనిపోయాయి, విస్తీర్ణం, వాటికి వేసిన ఆహారం, బరువు, ఎన్ని రోజులుగా పెంపకం చేపట్టారు, నీటి వసతి, వినియోగం తదితర అంశాలపై పరిశీలించినట్లు చేపల సొసైటీ బాధ్యులు తెలిపారు. పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు తరలించిన తర్వాత ఎలా చనిపోయాయనే నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. అయితే చేపలు మృత్యువాతపై సొసైటీ అధ్యక్షకార్యదర్శులు, ఉపాధ్యక్షులు నక్కా ఆదినారాయణ, నల్లంటి బసవయ్య, జువ్వల కోటేశ్వరరావు, నక్కా గాంధీలు మాట్లాడుతూ సుమారు 42ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువులో వేసిన చేపలను పట్టేందుకు శనివారం రాత్రి వలలు వేసి పట్టగా తెల్లవారుజామున చూసేసరికి మృతిచెందాయని వాపోయారు. అయితే చిక్కంలో పెట్టడంతో అప్పటికే మేత తీసుకున్న చేపలకు ఊపిరి ఆడక మృతిచెందినట్లుగా భావిస్తున్నామని, ఎలాంటి విషాహారం కానీ, బర్డ్‌ఫ్లూ వచ్చిన కోళ్లను వ్యర్థాలను మేతగా వేయాలని స్పష్టం చేశారు. తమపై గిట్టని వారు ఇలా విషప్రచారం చేస్తున్నారని, ఈ చెరువుపై ఆధారపడి 44మంది సభ్యులము జీవిస్తున్నామని చెప్పారు. సుమారు 2క్వింటాళ్ల వరకు మృత్యువాతకు గురవ్వగా తమను ప్రభుత్వమే ఆదుకోవాలని సొసైటీ సభ్యులు కోరుతున్నారు.

అర్హుల జాబితాను త్వరితగతిన పూర్తి చేయాలి

» జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య

బోనకల్, ఫిబ్రవరి 25(ఆంధ్రజ్యోతి): పీఎం కిసాన్ పథకం కింద అర్హుల జాబితాను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయాధికారి ధనసరి పుల్లయ్య సూచించారు. మండలంలోని నారాయణపురం మైనర్ పరిధిలో సాగు చేస్తున్న మక్క పొలాలను మంగళవారం ఆయన పరిశీలించారు. వారబందీ విధానం వలన కాల్వల చివర భూములకు తడులు సక్రమంగా అందడం లేదని, కొన్ని రోజుల పాటు నిరవధికంగా నీటిని విడుదల చేయాలని రైతులు కోరారు. కార్యక్రమంలో ఏడీఏ స్వర్ణ విజయచంద్ర, ఏవో వినయ్‌కుమార్, ఇరిగేషన్ డీఈఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కళాశాలల్లో వీడ్కోలు సమావేశం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి

ఏన్కూరు, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించాలని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సింహాచలం కోరారు. మంగళవారం వీడ్కోలు సమావేశం జరిగింది. ఖమ్మం పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు శెట్టిపల్లి నాగేశ్వరరావు నారాయణ భసవమ్మ ట్రస్టు ద్వారా చేస్తున్న సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో కృష్ణప్రసాద్, బాబులాల్, పీవీ రామారావు, వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, లక్ష్మీనర్సింహారావు, రమాదేవి, రాజన్న, కిషోర్‌బాబు, సాంబశివరావు, కవిత, బ్రహ్మయ్య, లావణ్య, మస్తాన్ పాల్గొన్నారు

సత్తుపల్లిరూరల్‌లో...

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు లక్ష్యం కోసం శ్రమించాలని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీ.భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం కళాశాల వార్షికోత్సవంతో పాటు ఇంట ర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు లలితమ్మ, ప్రమీల, వనజారాణి, కల్పన, సత్యనారాయణ, కృష్ణవేణి, వెంకటేశ్వరరావు, జాబీనా, సంధ్యారాణి, ప్రి యాంక, వెంకటేశ్వర్లు, సీత, పాల్గొన్నారు.

కల్లూరులో..

కల్లూరు, ఫిబ్రవరి25 (ఆంధ్రజ్యోతి) కల్లూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఘనంగా కళాశాల వార్షికోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు పసుమర్తి చందర్‌రావు, స్ఫూర్తి ఫౌండేషన్ అధినేత శ్రీవ్యాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దోసపాటి భాస్కర్‌రావు, నల్లగట్ల కిషోర్, పుచ్చకాయల సత్తిరెడ్డి, షకీల భాను, శ్రీనివాసరావు, కిరణ్‌కుమార్, వీరభద్రం, బాలకృష్ణ, తదితరులున్నారు.

మధిరటౌన్‌లో...

మధిరటౌన్, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కష్టపడి చదవాలని సీఐ డి.మధు అన్నారు. మంగళవారం మధిర వర్తక సంఘ కల్యాణ మండపంలో జరిగిన భరత్ విద్యాసంస్థల వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భరత్ విద్యాసంస్థల చైర్మన్ శీలం వెంకటరెడ్డి, డైరెక్టర్ విద్యాలత, ఎంఈవో ప్రభాకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పాల్గొన్నారు.



ఏన్కూర్‌లో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సింహాచలం



కల్లూరులో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు

మిర్చి కొనుగోలుకు కృషి చేయాలని వినతి

తల్లాడ, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): నాఫెడ్, మార్క్‌ఫెడ్ సంస్థల ద్వారా మిర్చి కొనుగోలుకు కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని కోరుతూ ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డికి రైతుసంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు. మంగళవారం తల్లాడ మండలం కుర్నవల్లి పర్యటనకు వచ్చిన ఎంపీని రైతుసంఘం నాయకుల బృందం కలిసి వినతిపత్రం సమర్పించారు.. మిర్చి క్వింటాకు రూ.25వేలు ధర దక్కేలా మిర్చి బోర్డు ఏర్పాటుకు కృషి చేయాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యుడు శీలం సత్యనారాయణరెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు కల్యాణపు కృష్ణయ్య, నల్లమోతు మోహన్‌రావు, ఐనాల రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

వైరా, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటుచేయాలని, క్వింటా ఒక్కింటికి రూ.25వేలు ధర నిర్ణయించి కేంద్రప్రభుత్వ సంస్థ నాఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు చేసేందుకు చొరవ తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌కు అఖిలపక్ష రైతుసంఘాల ప్రతినిధులు మంగళవారం క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. జిల్లాలోనే వైరా నియోజకవర్గ పరిధిలో ఎక్కువ విస్తీర్ణంలో మిర్చి సాగవుతుందని తెలిపారు. మిర్చి బోర్డు ఏర్పాటుచేసి క్వింటాకు రూ.25వేల చొప్పున కొనుగోలు చేయాలని, అందుకు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. నాయకులు బొంతు రాంబాబు, చింతనిప్పు చలపతిరావు, శీలం వెంకటనర్సిరెడ్డి, షేక్.ఖాసీం, గిరి, తోట నాగేశ్వరరావు, గారపాటి అశోక్, యడ్లపల్లి వీరయ్యచౌదరి, పమ్మి అశోక్, చెరుకుమల్లి నాగేశ్వరరావు, బాణోతు రామకృష్ణ పాల్గొన్నారు.



తల్లాడలో ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న రైతుసంఘం నాయకులు

సరోత్తంరెడ్డిని గెలిపించాలి

వైరా, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సరోత్తంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆపార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి సన్నే ఉదయ్‌ప్రతాప్ పిలుపునిచ్చారు. మంగళవారం వైరాలో నిర్వహించిన బీజేపీ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నెల్లూరి కోటేశ్వరరావు, ఏపూరి శ్రీనివాసరావు, మనుబోలు వెంకటకృష్ణ, కోసూరి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

మధిరటౌన్, ఫిబ్రవరి23(ఆంధ్రజ్యోతి): ఖమ్మం, నల్లగొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డిని గెలిపించాలని కోరురూ మధిరలో బీజేపీ నాయకులు మంగళవారం వివిధ ప్రభుత్వ విద్యాలయాలలో ప్రచారం నిర్వహించారు. ఈ రాష్ట్రంలో బీజేపీనే ప్రత్యామ్నాయం, అని విద్యా వ్యవస్థ బలోపేతం కావాలంటే మండలిలో వారి పక్షాన బలంగా గళం వినిపించాలంటే బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, చిలివేరు సాంబ, రమేష్, నాగేశ్వరరావు, సుమంత్ పాల్గొన్నారు.

నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

» టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి

వైరా, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ, అధ్యాపకసంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి కోరారు. మంగళవారం వైరాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో షేక్.రంజాన్, ఏవీ.నాగేశ్వరరావు, షమీ, ఉద్దండు షరీ ఫ్, జి.రాజశేఖర్, జి.రామకృష్ణ, ఏ.సుధాకర్, కృష్ణారావు, వెంకటేశ్వరరావు, సాయిరామ్ తదితరులున్నారు.

మధిరటౌన్, ఫిబ్రవరి23(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డి గెలిస్తే ఓటరు గెలిచినట్లేనని యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చావా రవి అన్నారు. మంగళవారం మధిర యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, ఆంజనేయులు, మీరాఖాన్, వీరయ్య, నాగుల్‌మీరా, వినోద్‌రావు పాల్గొన్నారు.

ఏన్కూరు, ఫిబ్రవరి25(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల తరుపున పోరాడే అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డీఎస్ నాగేశ్వరరావు కోరారు. మంగళవారం తిమ్మరావుపేట ఉన్నతపాఠశాలలో ఓట్లను అభ్యర్థించారు. పుల్లయ్య, నర్సింహరావు, గోపాల్ పాల్గొన్నారు.